జాతీయ తెలుగు దినపత్రిక

NIZAMABAD EDITION

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

WANTED

గత 15 సంవత్సరాలుగా ప్రజల మన్ననలు పొందుతూ ప్రజల సమస్యలే ధ్యేయంగా పోరాడుతున్న "ప్రజాజ్యోతి" జాతీయ దినపత్రికకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా జిల్లా స్టాఫ్ రిపోర్టర్, నియోజకవర్గ ఇంఛార్జ్‌లు మరియు మండల రిపోర్టర్లు కావలెను.

అనుభవం కలిగిన రిపోర్టర్లు మరియు చక్కటి వార్తలు రాయగలిగే కొత్తవారికి కూడా అవకాశం కల్పించబడును.

ప్రజాజ్యోతి

సంప్రదించవలసిన నెంబర్లు

9440231967

నిజామాబాద్ | బుధవారం 7 అక్టోబర్ 2026 | సంపుటి : 16 | సంచిక : 207 | పేజీలు : 8 | వెల : 1/- | RNI No. TELTEL/2010/35558

శ్రీ పరాభవ నామ సంవత్సరం ఆషాఢ మాసం గ్రీష్మ ఋతువు దక్షిణాయణం సూర్యోదయం: 5.42 । సూర్యాస్తమయం: 6.22 చంద్రోదయం: 4.57 । చంద్రాస్తమయం: 5.20 తిథి: బహుళ చతుర్దశి రా. 1.37 వరకు, తదుపరి అమావాస్య నక్షత్రం: పుష్యమి సా. 10.23 వరకు, తదుపరి ఆశ్లేష యోగం: సిద్ధి రా. 8.18 వరకు, తదుపరి వ్యతీపాత కరణం: భద్ర మ. 2.45 వరకు, తదుపరి శకుని రా. 1.37 వరకు, తదుపరి

Published from : NIZAMABAD, WARANGAL, RANGAREDDY, KAMMAM, NALAGONDA http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

# డబ్బులు ఇస్తేనే రెవిన్యూ పనులు కదులుతున్నాయా?






**ముప్కాల్ రెవిన్యూ శాఖ పనితీరుపై ప్రజల ఆరోపణలు ఒక్కో పనికి ఒక్కో రేటు కుల ధ్రువీకరణ పత్రాల జారీలోనూ జాప్యం**

**ముప్కాల్, ప్రజాజోతి అక్టోబర్ 6** ముప్కాల్ మండల ప్రజలకు ప్రభుత్వ సేవలు సులభంగా అందించాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం వివిధ శాఖల్లో సిబ్బందిని నియమిస్తుంటే, ముప్కాల్ రెవిన్యూ శాఖలో మాత్రం పనులు చేయించుకోవడానికి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. డబ్బులు ఇస్తేనే పనులు త్వరగా జరుగుతున్నాయని, డబ్బులు ఇవ్వకపోతే ఏదో ఒక కారణంతో పనులు పెండింగ్‌లో పెడుతున్నారని పలువురు ప్రజలు ఆరోపిస్తున్నారు.రెవిన్యూ శాఖకు సంబంధించి సామాన్య ప్రజలు నిత్యం రేషన్ కార్డులు, కుల ధ్రువీకరణ పత్రాలు, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, భూ సంబంధిత పనులు, రిజిస్ట్రేషన్ వ్యవహారాలు, పంచనామాలు తదితర పనుల కోసం కార్యాలయాన్ని ఆశ్రయిస్తుంటారు. అయితే ఒక్కో పనికి ఒక్కో రేటు నిర్ణయించినట్టుగా వ్యవహారం సాగుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# కామారెడ్డిలో నార్కోటిక్స్ పోలీసుల ఆకస్మిక దాడులు



**దాడుల భయంతో కల్లు దుకాణాల మూసివేత.**

**. ఇద్దరు వ్యక్తుల అరెస్ట్**

**కామారెడ్డి రూరల్, అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి పట్టణంలో నార్కోటిక్స్ పోలీసులు నిర్వహించిన ఆకస్మిక తనిఖీలు కల్లు డిపోల నిర్వాహకుల్లో కలకలం రేపాయి. చట్టవిరుద్ధ కార్యకలాపాలు, కల్తీ కల్లు విక్రయాలపై నిఘాలో భాగంగా అధికారులు ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా పలు ప్రాంతాల్లో ఒక్కసారిగా తనిఖీలు చేపట్టినట్లు సమాచారం. దీంతో కల్లు డిపోల నిర్వాహకులు అప్రమత్తమై పలుచోట్ల దుకాణాలకు తాళాలు వేసి అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు తెలిసింది. నార్కోటిక్స్ పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో బాలా గౌడ్, జీవన్ గౌడ్ అనే ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసినట్లు సమాచారం.

# సీఈసీ జ్ఞానేష్ రాజీనామా చేయాలి

## ఎమ్మెల్యే మదన్ మోహన్ డిమాండ్

## కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ

**ఎల్లారెడ్డి, అక్టోబర్ -6(ప్రజా జ్యోతి )** రాజ్యాంగ వ్యవస్థలను భ్రష్టు పట్టిస్తూ, ప్రజాస్వామ్యాన్ని కేంద్రంలోని బీజేపీ సర్కార్ ఖూనీ చేస్తోందని ఎమ్మెల్యే మోహన్ రావు అన్నారు. కేంద్రానికి తొత్తుగా మారిన కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ) ప్రధాన కార్యదర్శి జ్ఞానేష్ కుమార్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సీఈసీ రాజీనామా కోరడంతో పాటు కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, సీఎం రేవంత్ రెడ్డి పిలుపు మేరకు ఓట్ చోర్... దేశ్ చోర్ పై పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ బహిరంగ ర్యాలీ చేపట్టారు. ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నుంచి మొదలైన ర్యాలీ అంబేద్కర్ చౌరస్తా మీదుగా గాంధీ చౌక్ వరకు కొనసాగింది.




# ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం

## జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 05 (ప్రజా జ్యోతి)** మాతా-శిశు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్జిల్లాలో ప్రజలందరికీ నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆదేశించారు. మాతా-శిశు ఆరోగ్య పరిరక్షణ, వ్యాధుల నివారణలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని స్పష్టం చేశారు. మంగళవారం కామారెడ్డి కలెక్టరేట్‌లో నిర్వహించిన వైద్య ఆరోగ్య శాఖ సమీక్షా సమావేశంలో ఏప్రిల్ నుంచి ఆగస్టు 2026 వరకు శాఖ సాధించిన ప్రగతిని జిల్లా కలెక్టర్ సమీక్షించారు.



# సీఈసీ జ్ఞానేష్ రాజీనామా చేయాలి

**ఎమ్మెల్యే మదన్ మోహన్ డిమాండ్**

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ**

**ఎల్లారెడ్డి, అక్టోబర్ -6(ప్రజా జ్యోతి )** రాజ్యాంగ వ్యవస్థలను భ్రష్టు పట్టిస్తూ, ప్రజాస్వామ్యాన్ని కేంద్రంలోని బీజేపీ సర్కార్ ఖూనీ చేస్తోందని ఎమ్మెల్యే మోహన్ రావు అన్నారు. కేంద్రానికి తొత్తుగా మారిన కేంద్ర ఎన్నికల సంఘం (సీఈసీ) ప్రధాన కార్యదర్శి జ్ఞానేష్ కుమార్ వెంటనే తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. సీఈసీ రాజీనామా కోరడంతో పాటు కేంద్ర ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ టీపీసీసీ రాష్ట్ర అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, సీఎం రేవంత్ రెడ్డి పిలుపు మేరకు ఓట్ చోర్... దేశ్ చోర్ పై పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ బహిరంగ ర్యాలీ చేపట్టారు. ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ నుంచి మొదలైన ర్యాలీ అంబేద్కర్ చౌరస్తా మీదుగా గాంధీ చౌక్ వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు మాట్లాడుతూ.. ఓటరు జాబితా సమగ్ర ప్రత్యేక సవరణ (ఎస్ఐఆర్ - సర్) పేర అర్హుల ఓట్లను తొలగించి జ్ఞానేష్ కుమార్ దారుణానికి పాల్పడ్డారని విమర్శించారు. సీఈసీతో రాజీనామా చేయించడమే కాక వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. స్వతంత్ర సంస్థగా పని చేయాల్సిన ఎన్నికల సంఘాన్ని, కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కీలుబొమ్మలా మార్చుకుందని విమర్శించారు. ప్రజాస్వామ్య విలువలను ప్రధాని మోడీ మంట కలుపుతున్నారని అన్నారు. అనంతరం ఎమ్మెల్యే మదన్ మోహన్ రావు ఆధ్వర్యంలో గాంధీ చౌక్ వద్ద సీఈసీ జ్ఞానేష్ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు మల్లికార్జున్, ఎల్లారెడ్డి మున్సిపల్ చైర్మన్ పద్మ శ్రీకాంత్, మున్సిపల్ కౌన్సిలర్లు, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, సర్పంచులు కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.







# కామారెడ్డి బల్దియాలో విజిలెన్స్ అధికారుల దాడులు బిల్లుల గోల్‌మాల్ పై ముమ్మర దర్యాప్తు

**కామారెడ్డి టౌన్ అక్టోబర్ 06(ప్రజాజ్యోతి)** కామారెడ్డి మున్సిపాలిటీలో వరుసగా చోటుచేసుకుంటున్న పరిణామాలు చర్చనీయాంశంగా మారుతున్నాయి. అవినీతి, అక్రమాలు, బిల్లుల చెల్లింపుల్లో అవకతవకలపై ఆరోపణలు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో ఏసీబీ తనిఖీల అనంతరం విజిలెన్స్ అధికారులు రంగంలోకి దిగడం బల్దియా వ్యవహారాలపై మరింత ఆసక్తిని పెంచుతోంది. తాజాగా పనుల బిల్లుల చెల్లింపుల్లో అవకతవకల ఆరోపణలపై విజిలెన్స్ అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి మున్సిపల్ కార్యాలయంలోని ఎంబీ బుక్కులు, బిల్లులు, సంబంధిత ఫైళ్లను పరిశీలించారు. కొన్ని కీలక రికార్డులను తమ వెంట తీసుకెళ్లినట్లు సమాచారం. 2026 మార్చి 16న కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ కార్యాలయంలో ఏసీబీ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. కార్యాలయ కార్యకలాపాలు, ఆర్థిక లావాదేవీలు, పెండింగ్ దరఖాస్తులు, రికార్డులను పరిశీలించారు. భవన నిర్మాణ అనుమతులు, ట్రేడ్ లైసెన్సులు, ఆస్తిపన్ను, ఇంధన ఖర్చులు తదితర అంశాలపై ఏసీబీ అధికారులు వివరాలు పరిశీలించినట్లు ఆ సమయంలో తెలిపారు. మున్సిపాలిటీలో శానిటేషన్, వాటర్ వర్క్స్, జనరల్ ఫండ్, 14వ, 15వ ఆర్థిక



సంఘం నిధులు, ప్రత్యేక అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లుల చెల్లింపులపై కొందరు కౌన్సిలర్లు సైతం ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. పనులు, అంచనాలు, ఎంబీ బుక్కులు, బిల్లుల మధ్య వ్యత్యాసాలపై సమగ్ర విచారణ జరపాలని కోరారు. విజిలెన్స్ బృందం ఈ నెల 1న కామారెడ్డి పట్టణంలోని పలు వార్డుల్లో ప్యాచ్‌వర్క్‌లు, సీసీ రోడ్డు, బోర్‌వెల్ మోటార్, స్ట్రీట్‌లైట్లు, డంపింగ్‌యార్డు తదితర పనులను పరిశీలించారు. అనంతరం కార్యాలయంలో సంబంధిత రికార్డులను తనిఖీ చేసి కొన్ని పనులకు సంబంధించిన అంశాలపై అధికారులు వివరాలు సేకరించినట్లు తెలుస్తోంది. పూర్తి నివేదికను ఉన్నతాధికారులకు సమర్పించనున్నట్లు సమాచారం. మున్సిపాలిటీ ద్వారా కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులు చేపడుతున్నారు. ప్రభుత్వం కూడా పట్టణ అభివృద్ధి కోసం పలు గ్రాంట్లు కేటాయిస్తోంది. మున్సిపాలిటీలో రోడ్లు, పార్కులు, డ్రైనేజీలు, మార్కెట్, వైకుంఠధామం తదితర అభివృద్ధి పనులకు వివిధ నిధులు మంజూరయ్యాయి. ఈ నేపథ్యంలో ప్రతి రూపాయి ప్రజాధనం సక్రమంగా ఖర్చవుతోందా పనుల నాణ్యతకు తగ్గట్టుగానే బిల్లులు చెల్లిస్తున్నారా గతంలో పూర్తయిన పనులకు మళ్లీ బిల్లులు చెల్లించారా ఎంబీ బుక్ లు, వర్క్ ఆర్డర్లు, బిల్లులు, చెల్లింపుల మధ్య ఏమైనా వ్యత్యాసాలు ఉన్నాయా అనే ప్రశ్నలు తెరపైకి వస్తున్నాయి. గతంలో ఏసీబీ తనిఖీలు, ఆ తర్వాత విజిలెన్స్ విచారణల నేపథ్యంలో బల్దియాలో అసలు ఏం జరుగుతోందన్న చర్చ ప్రజల్లో మొదలైంది. అయితే విచారణ పూర్తై ఎటువంటి నివేదిక వెలువడే అవకాశం ఉందో విజిలెన్స్ నివేదికలో ఏం తేలనుందో బాధ్యులపై చర్యలు ఉంటాయా లేక ఫైళ్ల పరిశీలనతోనే వ్యవహారం ముగుస్తుందా అన్నది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.

# ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యం







**జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్**

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 05 (ప్రజా జ్యోతి)** మాతా-శిశు ఆరోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించాలి జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్జిల్లాలో ప్రజలందరికీ నాణ్యమైన వైద్య సేవలు అందించడమే లక్ష్యంగా వైద్య ఆరోగ్య శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ఆదేశించారు. మాతా-శిశు ఆరోగ్య పరిరక్షణ, వ్యాధుల నివారణలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని స్పష్టం చేశారు. మంగళవారం కామారెడ్డి కలెక్టరేట్‌లో నిర్వహించిన వైద్య ఆరోగ్య శాఖ సమీక్షా సమావేశంలో ఏప్రిల్ నుంచి ఆగస్టు 2026 వరకు శాఖ సాధించిన ప్రగతిని జిల్లా కలెక్టర్ సమీక్షించారు. జిల్లాలో అసంక్రమిత వ్యాధుల గుర్తింపు పరీక్షల్లో 88 శాతం ప్రగతితో రాష్ట్రంలో రెండో స్థానం సాధించడం అభినందనీయమన్నారురక్తపోటు నియంత్రణలో 54 శాతం, మధుమేహ నియంత్రణలో 58 శాతం ప్రగతి నమోదైనట్లు తెలిపారు. ఈ-సంజీవని ద్వారా ఆగస్టు నెలలో 36,916 టెలి వైద్య సంప్రదింపులు నిర్వహించి రాష్ట్రంలో మూడో స్థానంలో నిలవడం అభినందనీయమన్నారు. జిల్లాలో సి-సెక్షన్ ప్రసవాల శాతం 67.5 శాతంగా ఉండటంపై కలెక్టర్ ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లో 52.7 శాతం, ప్రైవేటు ఆసుపత్రుల్లో 87 శాతం సి-సెక్షన్లు జరుగుతున్నందున అనవసర శస్త్రచికిత్సలను నివారించేందుకు ప్రైవేటు ఆసుపత్రుల్లో తప్పనిసరిగా సి-సెక్షన్ ఆడిట్ నిర్వహించాలని ఆదేశించారు. కామారెడ్డి ప్రభుత్వ సాధారణ ఆసుపత్రిలో ప్రాథమిక సి-సెక్షన్ కేసుల్లో ప్రతి కేసుకు పార్టోగ్రామ్‌ను సమర్థవంతంగా అమలు చేసి, అవసరమైన సందర్భాల్లో రెండో వైద్య అభిప్రాయం తీసుకోవాలని సూచించారు. గర్భిణుల్లో రక్తహీనత నివారణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, జిల్లాలో గుర్తించిన 4,213 మంది అధిక ప్రమాద గర్భిణులపై నిరంతర పర్యవేక్షణ, అనుసరణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. పెద్దకొడప్గల్, బాన్సువాడ, కామారెడ్డి ప్రాంతాల్లో వెనుకబడిన ఆరోగ్య సూచికల మెరుగుదలకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని సూచించారు. బాలికల్లో గర్భాశయ ముఖద్వార క్యాన్సర్ నివారణకు ఉద్దేశించిన హెచ్‌పీవీ టీకా కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో ఇంకా టీకా పొందని 5,451 మంది బాలికలకు పాఠశాలల వారీగా కార్యాచరణ రూపొందించి టీకాలు అందించాలని సూచించారు. డెంగ్యూ, టైఫాయిడ్ తదితర సీజనల్ వ్యాధుల నియంత్రణకు పంచాయతీరాజ్, పురపాలక శాఖలతో సమన్వయం చేసుకుని విస్తృతంగా పారిశుధ్య చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రభుత్వ ఆసుపత్రులపై ప్రజల్లో మరింత నమ్మకం కలిగేలా వైద్యులు, వైద్య సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వహిస్తూ మెరుగైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ సూచించారు. వైద్య సేవలకు సంబంధించి ఏవైనా అవసరాలు, సమస్యలు లేదా అదనపు సమాచారం కోసం జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి (డీఎంహెచ్ఓ)ను సంప్రదించాలని అధికారులు సూచించారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఎన్ వై గిరి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి వెంకట్, కామారెడ్డి ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వర్లు, బాన్సువాడ సూపరింటెండెంట్ శ్రీనివాస్, బీడబ్ల్యూఓ వెంకటేశ్వర్లు, వైద్యులు, అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గూడెంలో వి.బి.జి.--రామ్‌జీ గ్రామసభ





**గ్రామాభివృద్ధి, ఉపాధి పనులపై చర్చ**

**కామారెడ్డి రూరల్, అక్టోబర్ 6 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలం గూడెం గ్రామంలో వి.బి.జి.--రామ్‌జీ గ్రామసభను నిర్వహించారు. గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ గ్రామసభలో గ్రామాభివృద్ధికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు. గ్రామంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి కల్పనకు సంబంధించిన అంశాలపై అధికారులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్థులు తమ అభిప్రాయాలను వెల్లడించారు. ఈ సందర్భంగా గ్రామంలో అవసరమైన పనులను గుర్తించి ప్రాధాన్యత క్రమంలో చేపట్టే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరారు. గ్రామసభలో ప్రజల నుంచి వచ్చిన సూచనలు, అభిప్రాయాలను నమోదు చేసుకుని సంబంధిత అధికారులు, సిబ్బంది పరిశీలించి తదుపరి చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు.

గ్రామసభకు గ్రామ సర్పంచ్ యాదగిరి గౌడ్ అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యులు, ఉపసర్పంచ్, పంచాయతీ కార్యదర్శి సంగీత, ఫీల్డ్ అసిస్టెంట్, టెక్నికల్ అసిస్టెంట్‌తో పాటు గ్రామస్థులు పాల్గొన్నారు. గ్రామాభివృద్ధిలో ప్రజల భాగస్వామ్యం కీలకమని, గ్రామసభల ద్వారా ప్రజల అవసరాలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయనున్నట్లు తెలిపారు. గ్రామసభలో ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని గ్రామంలో చేపట్టాల్సిన పనులు, సమస్యలు, అభివృద్ధి అవసరాలను అధికారుల దృష్టికి తీసుకువచ్చారు. గ్రామసభను సజావుగా నిర్వహించేందుకు పంచాయతీ సిబ్బంది ఏర్పాట్లు చేశారు.

# రేషన్ డీలర్ల ర్యాలీకి భారీగా తరలిరావాలి




**భవిష్యత్ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమం**

**జిల్లా అధ్యక్ష, కార్యదర్శుల పిలుపు**

**కామారెడ్డి రూరల్ అక్టోబర్ 06 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారం, తమ హక్కులు మరియు భవిష్యత్ ప్రయోజనాల కోసం బుధవారం కామారెడ్డి పట్టణంలో నిర్వహించనున్న రేషన్ డీలర్ల ర్యాలీకి జిల్లాలోని ప్రతి రేషన్ డీలర్ తప్పనిసరిగా హాజరు కావాలని జిల్లా రేషన్ డీలర్ల సంఘం నాయకులు పిలుపునిచ్చారు. జిల్లాలోని 24 మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, జిల్లా కమిటీ సభ్యులు, రేషన్ డీలర్ మిత్రులు, అక్కలు, అన్నలు, తమ్ముళ్లు, చెల్లెళ్లందరూ ర్యాలీలో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఉదయం 10 గంటలలోపు కామారెడ్డి పట్టణంలోని నిజాంసాగర్ చౌరస్తా వద్దకు చేరుకోవాలని సూచించారు. నిజాంసాగర్ చౌరస్తా నుంచి ర్యాలీ ప్రారంభమై కొత్త బస్టాండ్, అశోక్‌నగర్ కాలనీ మీదుగా కలెక్టర్ కార్యాలయం వరకు కొనసాగుతుందని తెలిపారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం వద్ద తమ సమస్యలు, డిమాండ్లను అధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు పేర్కొన్నారు.

**ర్యాలీకి పోలీసుల అనుమతి**

రేషన్ డీలర్ల ర్యాలీ నిర్వహణకు సంబంధించి మంగళవారం జిల్లా పోలీసు అధికారులకు యూనియన్ తరఫున లేఖ అందజేయగా, ర్యాలీ నిర్వహణకు పోలీసుల అనుమతి లభించిందని యూనియన్ నాయకులు తెలిపారు. శాంతియుతంగా, క్రమశిక్షణతో ర్యాలీ నిర్వహించి తమ ఐక్యతను చాటాలని కోరారు.

**ప్రతి డీలర్ హాజరు కావాలి**

ఈ ర్యాలీ ఏ ఒక్కరి కోసం కాదని, రేషన్ డీలర్ల భవిష్యత్ కోసం నిర్వహిస్తున్న కార్యక్రమమని నాయకులు పేర్కొన్నారు. ప్రతి మండలం నుంచి డీలర్లు తప్పనిసరిగా హాజరై తమ మద్దతును తెలియజేయాలని కోరారు. మండలాల వారీగా హాజరు నమోదు చేయనున్నట్లు తెలిపారు. ర్యాలీకి హాజరుకాని వారికి జిల్లా కమిటీ నిర్ణయం మేరకు జరిమానా విధించే అవకాశం ఉంటుందని వెల్లడించారు. రేషన్ డీలర్లందరూ ఈ కార్యక్రమాన్ని తమ సొంత కార్యక్రమంగా భావించి, సమయానికి నిజాంసాగర్ చౌరస్తాకు చేరుకుని ర్యాలీని విజయవంతం చేయాలని జిల్లా మాజీ అధ్యక్షుడు, ప్రస్తుత గౌరవ అధ్యక్షుడు గౌరిశెట్టి రాజు కోరారు. అలాగే జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ రావు మరియు కార్యవర్గ సభ్యులు కూడా ప్రతి డీలర్ తప్పనిసరిగా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. "మన ఐక్యతే మన బలం.. మన భవిష్యత్ కోసం నిర్వహిస్తున్న ఈ ర్యాలీకి ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలి" అని రేషన్ డీలర్ల సంఘం నాయకులు పిలుపునిచ్చారు.

# మున్సిపల్ కార్మికుల వేతనాల చెల్లింపులో స్కామ్

ప్రతి నెల లక్షల రూపాయలు





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 05 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి పట్టణంలోని మున్సిపల్ పరిధిలో పని చేసే పారిశుధ్య కార్మికులకు చెల్లించే వేతనాలు అవకతవకలపై బీజేపీ మున్సిపల్ కౌన్సిలర్ లు బీజేపీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ ఫ్లోర్ లీడర్ మోటూరీ శ్రీకాంత్ మాట్లాడుతూ పట్టణములో నూతన పాలక వర్గం ఏర్పాటు అయిన నాటి నుండి అభివృద్ధి మాట తరువాత కనీసం వార్డుల్లో పారిశుధ్య సమస్య తీర్చాలని గత 8 నెలలుగా అన్ని పార్టీల కౌన్సిలర్ లు సర్వ సభ్య సమావేశాలలో విన్నవించుకున్న ఎలాంటి పురోగతి లేదని గత వారం ఉదయం హాజరు సమయంలో బీజేపీ కౌన్సిలర్ల బృందం ఉదయం వెళ్లగా అక్కడ పని చేసే సిబ్బందికి, హాజరు పట్టికలో వేసిన హాజరుకి సంబంధం లేదని , జీతాల చెల్లింపులో కూడా అవకతవకలు జరుగుతున్నాయని అధికారుల దృష్టికి తీసుకెళ్లగా పారిశుధ్య కార్మికుల వేతనాలు చెల్లించే 35 గ్రూపులకు చెల్లించిన వేతనాల విషయంలో అనుమానంతో ఉదయం కార్మికులను వివరాలు అడిగి తెలుసుకోవడం జరిగిందని. మున్సిపల్ నుండి గ్రూపులకు చెల్లించిన వేతనానికి కార్మికులకు చెల్లించిన వేతనానికి చాలా తేడా ఉన్నదని అన్నారు. వేతనాలు చెల్లించే గ్రూపులో లేని వారికి చెక్ పవర్ ఉండటం, చెక్ పవర్ ఉన్న వారు చేతి వాటం చూపడం, వేతనాలు చెల్లించేటప్పుడు కోతలు విధించడం అనేక అనుమానాలకు తావిస్తుందని అన్నారు. పూర్తి స్థాయి శానిటేషన్ ఇన్స్పెక్టర్ లేకపోవడం వల్ల ఇంచార్జీల కారణంగా డబ్బులు అవకతవకలు జరుగుతున్నాయని, వాటర్ వర్క్స్ విభాగం, ఎలక్ట్రిసిటీ ఉద్యోగులు, కార్యాలయ సిబ్బంది విత్తనాల విషయంలో కూడా అనేక అనుమానాలు ఉన్నాయని అన్నింటి విషయంలో విచారణ చేపట్టాలని కలెక్టర్, ఎమ్మెల్యే కి విజ్ఞప్తి చేస్తామని అన్నారు.నిజాలు నిగ్గు తేలాల్సిన అవసరం ఉందని ప్రతి నెల లక్షల రూపాయలు దారి మళ్లుతున్నాయని, ప్రజా ధనం దుర్వినియోగం అయితే బీజేపీ చూస్తూ ఊరుకోదని అన్నారు.

# జాతీయ రహదారి-44 వెంట ఆహార సంస్థల్లో టీజీ సేఫ్ ప్రత్యేక తనిఖీలు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 05 (ప్రజా జ్యోతి)** ఆరు రెస్టారెంట్ల ఆహార లైసెన్సులు సస్పెన్షన్ ఇతర సంస్థలకు నోటీసులు ప్రజలకు సురక్షితమైన, నాణ్యమైన ఆహారం అందేలా చర్యలు తీసుకోవడంలో భాగంగా తెలంగాణ స్టాండర్డ్స్ అథారిటీ ఫర్ ఫుడ్ అండ్ ఎసెన్షియల్ డ్రగ్స్ (టీజీ సేఫ్) ఆధ్వర్యంలో మంగళవారం జాతీయ రహదారి-44 వెంట ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. టీజీ సేఫ్‌కు చెందిన 10 ఎన్ఫోర్స్మెంట్ బృందాలు మెదక్, నిజామాబాద్, కామారెడ్డి జిల్లాల్లో మొత్తం 20 ఆహార సంస్థలను తనిఖీ చేశాయి. కామారెడ్డి జిల్లాలో జాతీయ రహదారి-44 వెంట 8 రెస్టారెంట్లను తనిఖీ చేశారు. తనిఖీల సందర్భంగా జైకా మల్టీ క్యూజిన్ ఫ్యామిలీ రెస్టారెంట్ (బస్వాపూర్), ది మాల్గుడి రెస్టారెంట్ (అంతంపల్లి, భిక్నూర్), వసుధ ఫ్యామిలీ రెస్టారెంట్ (భిక్నూర్), న్యూ ఉడిపి కృష్ణ భవన్ (అడ్లూర్), లుఫ్యాన్స్ ఫ్యామిలీ రెస్టారెంట్ (అడ్లూర్ ఎల్లారెడ్డి), తాజ్ ఫ్యామిలీ దాబా (సదాశివనగర్) లో పరిశుభ్రత లోపాలు, ఆహార పదార్థాల సక్రమ నిల్వ లేకపోవడం, కీటకాల ఉనికి, గడువు ముగిసిన ఆహార పదార్థాలు, వంటగది అపరిశుభ్రత తదితర తీవ్రమైన ఉల్లంఘనలు గుర్తించారు. దీంతో ఆయా సంస్థల ఆహార లైసెన్సులను సస్పెండ్ చేసి, వ్యాపార కార్యకలాపాలను తక్షణమే నిలిపివేయాలని ఆదేశించారు. శ్రీ ఆధ్య గ్రాండ్ మల్టీ క్యూజిన్ రెస్టారెంట్ (జంగంపల్లి) కు షోకాజ్ నోటీసు జారీ చేసి జరిమానా విధింపునకు చర్యలు చేపట్టగా, ఆర్.ఎస్. గ్రాండ్ రెస్టారెంట్ (నర్సన్నపల్లె)కు లోపాలను సరిదిద్దుకోవాలని ఇంప్రూవ్మెంట్ నోటీసు జారీ చేశారు. పునః తనిఖీ అనంతరం తదుపరి చర్యలు తీసుకోనున్నారు. మూడు జిల్లాల్లో నిర్వహించిన తనిఖీల్లో కల్తీ అనుమానంతో 21 ఆహార నమూనాలను సేకరించారు. మొత్తం 9 సంస్థల లైసెన్సులు సస్పెండ్ చేయగా, 6 సంస్థలకు షోకాజ్ నోటీసులు, 5 సంస్థలకు ఇంప్రూవ్మెంట్ నోటీసులు జారీ చేశారు. ఇందులో కామారెడ్డి జిల్లాలో 6 సంస్థల లైసెన్సులు సస్పెండ్ అయ్యాయి. ఆహార వ్యాపార సంస్థలు తప్పనిసరిగా ఆహార భద్రతా ప్రమాణాలను పాటిస్తూ పరిశుభ్రమైన వాతావరణంలో ఆహారాన్ని తయారు చేసి విక్రయించాలని టీజీ సేఫ్ అధికారులు సూచించారు. నిబంధనలు ఉల్లంఘించే సంస్థలపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

# క్షయ వ్యాధిగ్రస్తులు పౌష్టి కాహారాన్ని తీసుకోవాలి



**ఇందల్వాయి( ప్రజా జ్యోతి ) అక్టోబర్. 6** ఇందల్వాయి మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో క్షయ వ్యాధిగ్రస్తులు చికిత్స సమయంలో పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖఅధికారి డాక్టర్ రాజశ్రీ తెలిపారు. టీబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగ తిరుమల మెడికల్ అకాడమీ వ్యవస్థాపకులు పరమేశ్వర్ రెడ్డి సహకారంతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఇందల్వాయి పరిధిలోగల డిచ్పల్లి ఇందల్వాయి మండలంలోని క్షయ వ్యాధిగ్రస్థులకు 50 కిట్లను అందజేయడం జరిగింది. క్షయ వ్యాధితో బాధపడుతున్న రోగులు సమయానుకూలంగా మందులు వేసుకోవాలని వాటితో పాటే పోషక విలువలు కలిగిన ఆహారాన్ని తీసుకోవడం వల్ల క్షయ వ్యాధి తొందరగా నయం అవుతుందని, అన్ని స్వచ్ఛంద సంస్థలు కార్పొరేట్ సంస్థలు ఇలా పోషక కిట్లను ఇవ్వడానికి ముందుకు రావాలని వైద్యాధికారి డా శ్రీశ్రీ సుశాంత్ రెడ్డి సూచించారు. క్షయ వ్యాధి లేని సమాజాన్ని నిర్మించాలని అందుకు సమాజం యొక్క సహకారం అవసరమని తెలిపారు. ప్రతి ఒక్కరూ క్షయ వ్యాధి పట్ల అవగాహన కలిగి ఉండాలని తెలిపారు ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అడ్మిస్టేటింగ్ ఆఫీసర్ సుమన్ కుమార్, కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ సి.సి నాగరాజ్, ఆరోగ్య బోధకులు వెంకటేశ్వర్లు, ఎన్. ఎచ్. ఎం.ప్రోగ్రాం ఆఫీసర్ విశాల రాణి,పి. ఎచ్. ఎన్. మేరమ్మ ఆరోగ్య పర్యవేక్షకులు సమాధానం,దేవపాల, టీ. బి. ఎస్. టీ. ఎల్. ఎస్ పద్మ ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# మన ఊరు--మన భద్రతపై పోలీసుల అవగాహన



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) అక్టోబర్. 6** ఇందల్వాయి: "మన ఊరు--మన భద్రత, మన బాధ్యతే.. మహిళా భద్రత మనందరి బాధ్యత" అనే నినాదంతో ఇందల్వాయి మండల కేంద్రంలో పోలీసులు ప్రజలకు అవగాహన కల్పించారు. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అనుమానాస్పద కాల్స్, మెసేజ్‌లు, లింక్‌లకు స్పందించవద్దని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో 112/100 హెల్ప్‌లైన్‌ను సంప్రదించాలని తెలిపారు. పోలీసులకు ప్రజలు సహకరిస్తే సురక్షిత సమాజాన్ని నిర్మించవచ్చని, "మన ఊరిని సురక్షితంగా ఉంచే బాధ్యత మనందరిదే" అని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుళ్లు శ్రీనివాస్, రాకేష్ పాల్గొని ప్రజలకు భద్రత, మహిళా రక్షణ, సైబర్ నేరాలపై పలు సూచనలు చేశారు.

# కాలబైరవ స్వామి దుకాణ సముదాయాల వేళము



ఈఓ ప్రభు రామ్ చంద్రం గుప్తా

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 06 (ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండల కేంద్రంలో పవిత్రమైన పుణ్యక్షేత్రంఇసన్నపల్లి- రామారెడ్డి, మం.రామారెడ్డి, జిల్లా. కామారెడ్డి. నందు వేలము ప్రకటన చేయడం జరిగింది. ఇందు మూలముగా సమస్త గ్రామ ప్రజలకు భక్తులు మరియు వ్యాపారులకు తేలియ జేయునది. దేవస్థానములో దుకాణము టెంకాయలు,పూజ సామాగ్రి, కూల్ డ్రింక్స్, శీతల పానీయం, పూసవేర్లు దుకాణము నిర్వహించుకోనుటకు గాను తేది: 08/10/2026 గురు వారము దేవాలయ ప్రాంగణంలో ఉదయం 11-00 గంలకు బహిరంగ వేలము కలదు. 10.000/-లు డిపాజిట్ చెల్లించి వేలంలో పాల్గొనగలరు. తేది: 01-11-2026 నుండి తేది: 30/10/2027 వరకు ఒక సంవత్సరమునకు మాత్రమే కాలపరిమితి వర్తించును.వేలము షరతులు వేలము ముందు తెలుపబడును. ఇట్లుకార్యనిర్వాహణాధికారి ప్రభు రాంచంద్రం గుప్తా ప్రకటన ద్వారా తెలిపారు.

# ఎం ఎస్ ఎఫ్ మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్..ఆధ్వర్యంలో

**హాలో విద్యార్థి - చలో ఉస్మానియా యూనివర్సిటీ.**

**పద్మ శ్రీ మందకృష్ణ మాదిగ వారి పిలుపు మేరకు.**



**కోటగిరి, అక్టోబర్ 6, ప్రజా జ్యోతి.** బాన్సువాడ నియోజకవర్గ ఇంఛార్జ్ సోంపూర్ పోచిరాం మాదిగ గారి ఆధ్వర్యంలో బాన్సువాడ నియోజకవర్గ వివిధ మండలాల నుంచి తరలి వెళ్లినా యువ నాయకులు సమాజ అభివృద్ధి విద్యతోనే సాధ్యమని, విద్యారంగం లోని సమస్యలు పరిష్కారానికి ప్రభుత్వాల దృష్టికి పోరాటాల రూపం లో ముందుకు తీసుకెళ్లే విధంగా కార్యాచరణ లో భాగంగా. విద్యార్థి నాయకత్వాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ఈ కార్యక్రమం చేపట్టడం జరుగు తుంది. అందులో భాగంగా బాన్సువాడ నియోజకవర్గం నుంచి భారీగా ఎం ఎస్ ఎఫ్ విద్యార్థి యువ నాయకులు, కోటగిరి, పోతంగల్ మండల నేర్రోళ్ళ అశోక్ మాదిగ, పోశెట్టి మాదిగ సీనియర్ నాయకులు నాగయ్య , ఎన్ .హరిదాస్ మాదిగ, జి .నవీన్ మాదిగ, సంతోష్ మాదిగ, నాగేష్ మాదిగ,వినోద్ మాదిగ,గణేష్ మాదిగ, నర్సింలు మాదిగ, నితిన్ మాదిగ మాదిగ యువ నాయకులు బయలుదేరడం జరిగింది..

# చిన్న మల్లారెడ్డి పీఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్‌లో రెండో జత యూనిఫామ్‌ల పంపిణీ



**కామారెడ్డి రూరల్, అక్టోబర్ 06 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి మండలం చిన్న మల్లారెడ్డి గ్రామంలోని పీఎం శ్రీ జెడ్పీహెచ్ఎస్ బాయ్స్ పాఠశాలలో విద్యార్థులకు రెండో జత యూనిఫామ్‌లను మంగళవారం పంపిణీ చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయిరెడ్డి, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ భారతి బాయి చేతుల మీదుగా విద్యార్థులకు రెండో జత యూనిఫామ్‌లను అందజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు మెరుగైన విద్యతో పాటు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు ప్రభుత్వం చేపడుతున్న కార్యక్రమాల్లో భాగంగా విద్యార్థులకు యూనిఫామ్‌లు అందజేస్తున్నారు. విద్యార్థులు ప్రతిరోజూ పాఠశాలకు క్రమశిక్షణతో హాజరై, యూనిఫామ్‌లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఈ సందర్భంగా ఉపాధ్యాయులు సూచించారు. రెండో జత యూనిఫామ్‌లు అందుకోవడంతో విద్యార్థులు ఆనందం వ్యక్తం చేశారు. విద్యార్థులకు ఒకటి కంటే ఎక్కువ జతల యూనిఫామ్‌లు అందుబాటులో ఉండడం వల్ల పాఠశాలకు క్రమం తప్పకుండా యూనిఫామ్‌తో హాజరయ్యేందుకు, పరిశుభ్రతను పాటించేందుకు అవకాశం ఉంటుందని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు సాయిరెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు ప్రభుత్వం కల్పిస్తున్న విద్యా సదుపాయాలను సద్వినియోగం చేసుకుని విద్యలో ఉన్నత ఫలితాలు సాధించాలని ఆకాంక్షించారు. పాఠశాలలో విద్యార్థుల విద్యాభివృద్ధితో పాటు క్రమశిక్షణ, పరిశుభ్రతకు ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు.అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ భారతి బాయ్ మాట్లాడుతూ విద్యార్థుల సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న సౌకర్యాలను ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. విద్యార్థులు కష్టపడి చదివి తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సీఆర్‌పీ చిరంజీవి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సొంతింటి కలను నెరవేర్చేందుకు కృషి



రూ.5 లక్షలతో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనుల పరిశీలన

**బీర్కూర్, అక్టోబర్ 6 (ప్రజాజ్యోతి)** అర్హులైన పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తోందని దామరంచ గ్రామ సర్పంచ్ బోయిని శంకర్ అన్నారు. మంగళవారం దామరంచ గ్రామంలో రూ.5 లక్షల వ్యయంతో చేపడుతున్న ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను ఆయన స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు.
ఈ సందర్భంగా సర్పంచ్

**బోయిని శంకర్ మాట్లాడుతూ..!**

తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనంతరం పేదలు, అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లను నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చిందన్నారు. ఇచ్చిన హామీ మేరకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి చర్యలు చేపడుతోందని తెలిపారు. రూ.5 లక్షల ఆర్థిక సహాయంతో అర్హులైన లబ్ధిదారులు సొంతింటి కలను సాకారం చేసుకునే అవకాశం కల్పిస్తున్నట్లు చెప్పారు.ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి నిర్ణీత సమయంలో పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని తెలిపారు. సుమారు మూడు నెలల్లో నిర్మాణ పనులను పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. 400 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో ఫిల్లర్ రూఫింగ్ విధానంలో స్లాబ్ నిర్మాణం చేపడుతున్నట్లు వివరించారు.పేదల సంక్షేమం, అభివృద్ధే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తోందని, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేసేందుకు ప్రభుత్వం కృషి చేస్తోందని సర్పంచ్ అన్నారు. గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను నాణ్యతతో, వేగంగా పూర్తి చేసేలా లబ్ధిదారులకు అవసరమైన సహకారం అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ ఇ.శంకర్, ఇందిరమ్మ కమిటీ సభ్యుడు లక్ష్మీనారాయణ, కాంగ్రెస్ నాయకులు బాబన్న, బోయిని లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# కాలబైరవ స్వామి కి సింధూర పూజలు





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 05(ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా రామారెడ్డి మండల కేంద్రంలోని ఈసన్నపల్లి- రామారెడ్డి గ్రామాలలో వెలసిన పవిత్రమైన పుణ్యక్షేత్రం శ్రీ దక్షిణ కాశీ శ్రీ కాలభైరవ స్వామి ఆలయంలో మంగళవారం స్వామివారికి బహులాష్టమి సందర్భంగా సింధూర పూజలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి స్వామివారికి నైవేద్యాలు సమర్పించారు. తదుపరి ఆలయ సిబ్బంది భక్తులకు మహా అన్నదాన ప్రసాదానాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ప్రభు రామచంద్రం గుప్త, జూనియర్ అసిస్టెంట్ లక్ష్మణ్, ఆలయ పూజారి శ్రీనివాస్ శర్మ, వంశీ శర్మ, ఆలయ సహాయకులు నాగరాజు, భరత్, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# డబ్బులు ఇస్తేనే రెవిన్యూ పనులు కదులుతున్నాయా?

**ముప్కాల్ రెవిన్యూ శాఖ పనితీరుపై ప్రజల ఆరోపణలు ఒక్కో పనికి ఒక్కో రేటు కుల ధ్రువీకరణ పత్రాల జారీలోనూ జాప్యం**

**ముప్కాల్, ప్రజాజోతి అక్టోబర్ 6** ముప్కాల్ మండల ప్రజలకు ప్రభుత్వ సేవలు సులభంగా అందించాలనే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం వివిధ శాఖల్లో సిబ్బందిని నియమిస్తుంటే, ముప్కాల్ రెవిన్యూ శాఖలో మాత్రం పనులు చేయించుకోవడానికి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. డబ్బులు ఇస్తేనే పనులు త్వరగా జరుగుతున్నాయని, డబ్బులు ఇవ్వకపోతే ఏదో ఒక కారణంతో పనులు పెండింగ్‌లో పెడుతున్నారని పలువురు ప్రజలు ఆరోపిస్తున్నారు.రెవిన్యూ శాఖకు సంబంధించి సామాన్య ప్రజలు నిత్యం రేషన్ కార్డులు, కుల ధ్రువీకరణ పత్రాలు, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు, భూ సంబంధిత పనులు, రిజిస్ట్రేషన్ వ్యవహారాలు, పంచనామాలు తదితర పనుల కోసం కార్యాలయాన్ని ఆశ్రయిస్తుంటారు. అయితే ఒక్కో పనికి ఒక్కో రేటు నిర్ణయించినట్టుగా వ్యవహారం సాగుతోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కార్యాలయానికి వచ్చి పని చేయించుకోవడానికి ఒక రేటు, సిబ్బంది ఇంటికి వచ్చి పంచనామా నిర్వహిస్తే మరో రేటు అన్నట్లుగా పరిస్థితి ఉందని పలువురు చెబుతున్నారు.

**ఒకే రేషన్ కార్డులో భార్యాభర్తలు కుల ధ్రువీకరణ పత్రాల్లో వ్యత్యాసం**

ఎస్సి , ఎస్టీ కుల ధ్రువీకరణ పత్రాల జారీ విషయంలోనూ ప్రజలు పలు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. ఒకే రేషన్ కార్డులో భార్యాభర్తలు ఉన్నప్పటికీ, ఇద్దరూ ఒకే కుటుంబానికి చెందినవారైనప్పటికీ ఒకరికి కుల ధ్రువీకరణ పత్రం జారీ చేసి, మరొకరికి మాత్రం ఇవ్వకుండా జాప్యం చేస్తున్నారని కొందరు ప్రజలు ఆరోపిస్తున్నారు.ఎస్సి కుల ధ్రువీకరణ పత్రం కోసం అవసరమైన అన్ని పత్రాలను సమర్పించడంతో పాటు, సంబంధిత పత్రాలపై ఇద్దరు ప్రభుత్వ ఉద్యోగుల సంతకాలు తీసుకుని, వారి ఐడీ కార్డుల జిరాక్స్ ప్రతులను సైతం సమర్పించినప్పటికీ రోజులు గడుస్తున్నా కుల ధ్రువీకరణ పత్రం జారీ చేయడం లేదని బాధితులు చెబుతున్నారు. అవసరమైన పత్రాలన్నీ సమర్పించిన తర్వాత కూడా ధ్రువీకరణ పత్రం ఎందుకు జారీ కావడం లేదో స్పష్టమైన కారణం చెప్పాలని, దరఖాస్తులో ఏమైనా లోపాలు ఉంటే వాటిని తెలియజేసి సరిదిద్దుకునే అవకాశం కల్పించాలని ప్రజలు కోరుతున్నారు. ఒకే కుటుంబంలో ఒకరికి ధ్రువీకరణ పత్రం ఇచ్చి మరొకరికి ఇవ్వకపోవడంపై అధికారులు స్పష్టత ఇవ్వాల్సిన అవసరం ఉందని వారు అంటున్నారు.

**కొత్త రేషన్ కార్డుకు కూడా డబ్బులు అడుగుతున్నారనే ఆరోపణలు**

కొత్త రేషన్ కార్డు కోసం దరఖాస్తు చేసుకున్న ప్రజల వద్ద కూడా డబ్బులు అడుగుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ప్రభుత్వం అందించే పథకాలు, సేవలు అర్హులైన ప్రతి ఒక్కరికీ సులభంగా అందాల్సి ఉండగా, వాటి కోసం కూడా అదనంగా డబ్బులు చెల్లించాల్సి వస్తోందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.




**పంచనామాకు ప్రత్యేక రేటా?**

కళ్యాణలక్ష్మి తదితర ప్రభుత్వ పథకాలకు సంబంధించి ఇంటికి వెళ్లి పంచనామా నిర్వహించాల్సిన సందర్భాల్లో కూడా డబ్బులు అడుగుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. కార్యాలయానికి వచ్చి పని చేయించుకుంటే ఒక రేటు, ఇంటికి వచ్చి పంచనామా చేస్తే మరో రేటు అన్నట్లుగా వ్యవహారం ఉందని ప్రజలు చెబుతున్నారు. పనిని బట్టి, పరిస్థితిని బట్టి డబ్బులు అడుగుతున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

**ప్రైవేట్ భవనంలో కార్యాలయం అద్దె, విద్యుత్ బిల్లులపై ప్రశ్నలు**

ముప్కాల్ రెవిన్యూ శాఖకు సంబంధించిన జీపీవోలు రెవిన్యూ కార్యాలయంలో కాకుండా బయట ప్రైవేట్ భవనంలో అద్దెకు గదిని తీసుకుని విధులు నిర్వహిస్తున్నారని ప్రజలు చెబుతున్నారు. ఆ గదికి అద్దెతో పాటు విద్యుత్ బిల్లును కూడా తామే చెల్లిస్తున్నామని సంబంధిత వారు చెబుతున్నట్లు సమాచారం. ప్రభుత్వం నుంచి ఎలాంటి బిల్లు రావడం లేదని చెప్పడం పట్ల కూడా ప్రజల్లో సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రభుత్వ విధులు నిర్వహించే సిబ్బంది ప్రైవేట్ భవనంలో కార్యాలయాన్ని నిర్వహిస్తే, ఆ గది అద్దె, విద్యుత్ బిల్లుల చెల్లింపు ఎవరి బాధ్యత? ప్రభుత్వం నుంచి నిధులు వస్తున్నాయా? వస్తే ఏ రూపంలో వస్తున్నాయి? అనే అంశాలపై ఉన్నతాధికారులు స్పష్టత ఇవ్వాలని ప్రజలు కోరుతున్నారు.

**డబ్బులు ఇవ్వకపోతే పని జరగదు అంటున్న ప్రజలు**

డబ్బులు ఇవ్వకపోతే మా పని ఎక్కడ ఆగిపోతుందో తెలియదు. అధికారులను ప్రశ్నిస్తే మరింత ఆలస్యం అవుతుందేమోనని భయపడుతున్నాం" అని పలువురు ప్రజలు వాపోతున్నారు.

ఒక్కో సర్టిఫికెట్‌కు ఒక్కో రేటు, కార్యాలయానికి వస్తే ఒక రేటు, ఇంటికి వచ్చి పంచనామా చేస్తే మరో రేటు అన్నట్లుగా వ్యవహారం కొనసాగుతోందని వారు ఆరోపిస్తున్నారు.

ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ప్రభుత్వ సేవలు అందించాల్సిన సిబ్బంది వ్యవహారశైలిపై ప్రజల్లో అసంతృప్తి వ్యక్తమవుతోంది. "దేవుడు వరమిచ్చినా పూజారి అడ్డుకున్నట్లు" ప్రజలకు అందాల్సిన సేవలు మధ్యలోనే నిలిచిపోతున్నాయని కొందరు వ్యాఖ్యానిస్తున్నారు.

**ఉన్నతాధికారులు విచారణ చేపట్టాలని డిమాండ్**

ముప్కాల్ రెవిన్యూ శాఖలో ప్రజల నుంచి డబ్బులు డిమాండ్ చేస్తున్నారనే ఆరోపణలు, కుల ధ్రువీకరణ పత్రాల జారీలో జాప్యం, ప్రైవేట్ భవనంలో కార్యాలయ నిర్వహణ, అద్దె-- విద్యుత్ బిల్లుల వ్యవహారం తదితర అంశాలపై జిల్లా స్థాయి ఉన్నతాధికారులు దృష్టి సారించాలని ప్రజలు కోరుతున్నారు.

ప్రభుత్వ సేవలకు నిర్ణయించిన రుసుములు ఏమిటి? ఏ సేవ ఉచితంగా అందించాలి? ఏ పనికి ఎంత ఫీజు చెల్లించాలి? అనే వివరాలను కార్యాలయంలో స్పష్టంగా ప్రదర్శించాలని ప్రజలు కోరుతున్నారు. అలాగే కుల ధ్రువీకరణ పత్రాలకు అవసరమైన పత్రాలు సమర్పించిన దరఖాస్తుదారుల విషయంలో జాప్యానికి కారణాలను వెల్లడించి, అర్హులైన వారికి వెంటనే ధ్రువీకరణ పత్రాలు జారీ చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

ప్రజల ఆరోపణలపై అధికారులు సమగ్ర విచారణ చేపట్టి వాస్తవాలను వెల్లడించాలని, ఆరోపణలు నిజమైతే బాధ్యులపై చర్యలు తీసుకోవాలని, లేనిపక్షంలో ప్రజలకు అధికారికంగా వివరణ ఇవ్వాలని స్థానికులు కోరుతున్నారు.

## కేజీబీవీ పాఠశాలను పరిశీలించిన మండల అధికారులు





**ప్రజాజ్యోతి,ఏర్గట్ల:** కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం (కేజీబీవీ)ను మంగళవారం ఏర్గట్ల మండల ప్రత్యేక అధికారి, ఎంపీడీవో వెంకటేశ్వర్లు, ఎంపీఓ, గ్రామపంచాయతీ కార్యదర్శి సందర్శించారు. ఈ సందర్భంగా అధికారులు పాఠశాలలోని వంటగది గది, మెనూ, సరుకుల నిల్వ మరియు ఇండెంట్ గదిని పరిశీలించారు. అలాగే పాఠశాల పరిసరాలను పరిశీలించి పారిశుద్ధ్యం, నిర్వహణ తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. విద్యార్థినులకు నాణ్యమైన ఆహారం అందించడంతో పాటు పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, వంటగది మరియు ఇతర ప్రదేశాల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని అధికారులకు సూచనలు చేశారు. పాఠశాల నిర్వహణకు సంబంధించి పలు విలువైన సూచనలు, సలహాలు అందించారు. ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది అధికారుల సూచనలను పాటిస్తూ విద్యార్థినులకు మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేస్తామని తెలిపారు.

## వారం రోజుల్లో విద్యుత్ సమస్య పరిష్కరిస్తాం



**ఇందల్వాయి ( ప్రజా జ్యోతి ) అక్టోబర్. 6** ఇందల్వాయి మండలం డోంకల్ గ్రామంలో విద్యుత్ సరఫరా సమస్యపై గ్రామ సర్పంచ్, వీడీసీ అధ్యక్షులు, గ్రామస్తులు విద్యుత్ శాఖ అధికారులను నిలదీశారు. గ్రామంలో తరచూ విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సర్పంచ్ రోహిత్ గౌడ్ తెలిపారు. విద్యుత్ సమస్యపై పలుమార్లు ఏఈలు, లైన్‌మెన్లకు ఫోన్ చేసి, సబ్‌స్టేషన్‌కు వెళ్లి సమస్యను వివరించినప్పటికీ పరిష్కారం కాలేదని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో వీడీసీ అధ్యక్షులు, సర్పంచ్ కలిసి ఏఈ జ్ఞానేశ్వర్‌ను గ్రామానికి పిలిపించి సమస్యపై ప్రశ్నించారు. విద్యుత్ సరఫరా సమస్యను వెంటనే పరిష్కరించాలని, లేకపోతే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాల్సి వస్తుందని వారు స్పష్టం చేశారు. దీనిపై స్పందించిన ఏఈ జ్ఞానేశ్వర్ నెల రోజుల్లోగా గ్రామంలో విద్యుత్ సమస్య లేకుండా చేస్తామని, ప్రజలకు సరిపడా విద్యుత్ సరఫరా అందించే బాధ్యత తమదేనని హామీ ఇచ్చారు.

## ఎత్తోండ సొసైటీ చైర్మన్ కోనేరు వెంకట సుబ్బారావు ప్రమాణ స్వీకారం.



**కోటగిరి, అక్టోబర్ 6, ప్రజా జ్యోతి.** బాన్సువాడ నియోజకవర్గం లోని కోటగిరి మండలం లోని ఎత్తోండ సొసైటీ చైర్మన్ కోనేరు వెంకట సుబ్బారావు పాలక వర్గం ప్రమాణ స్వికర కార్యక్రమం ఘనంగా జరిగింది,పాలక వర్గ సభ్యులు కమలావర్ వెంకటేష్, మన్నే సాయిలు, అగ్గు హన్మంతు,మేత్రి లస్మవ్వ,బొనిగే శ్యామ్ సుందర్,ఆలపాటి లక్ష్మి,జి. సరస్వతి, బి. తుక్కమ్మ, రేగులపాటి రాధిక, బోధన్ ఆనంద్,ముద్దన ఫనికుమార్,హంసల అశోక్, ప్రమాణ స్వీకారం చేశారు ఈ సందర్భంగా సోసైటీ చైర్మన్ కోనేరు వెంకట సుబ్బారావు మాట్లాడుతూ సోసైటీ అభివృద్ధి, సొసైటీ పరిధిలోని ఐదు గ్రామాలకు సంభందించిన రైతులకు సకాలంలో ఎరువుల సరఫరా చేస్తామని,రైతులు పండించిన ధాన్యం కొనుగోలు చేస్తామని నష్టాల్లో ఉన్న ఎత్తోండ సోసైటీ ని అభివృద్ధి చేసి లాభాల బాటలో తీసుకు వస్తామని తనపై తన పాలక వర్గంపై నమ్మకంతో ఈ పాలక వర్గం ఏర్పాటుకు సహకరించిన స్థానిక ఎంమ్మెల్యే,ముఖ్య సలహాదారులు పోచారం శ్రీనివాస్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేస్తూ పోచారం సహకారంతో ఎత్తోండ సోసైటీని అభివృద్ధి చేస్తామని అన్నారు,సోసైటీ పర్సనల్ ఇంచార్జి రియాజుద్దీన్ సమక్షంలో ప్రమాణ స్వీకారం ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఎత్తోండ సోసైటీ పరిధిలో గల ఐదు గ్రామాలకు సంబందించిన సొసైటీ సభ్యులు, రైతులు పాల్గొన్నారు.

## సిరికొండ : పట్టాలు ఇప్పించాలని ఎమ్మెల్యే కు వినతి



**సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే డా.ఆర్.భూపతి రెడ్డి**
**సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని వెల్లడి**

**సిరికొండ, ప్రజా జ్యోతి** సిరికొండ మండలం సిరికొండ గ్రామంలోని సర్వే 532 లో దాదాపు 20 ఏళ్లుగా తాము స్థలంలో ఉన్నామని వాటికి పట్టాలు ఇప్పించాలని కోరుతూ.. నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యేగా డా.ఆర్.భూపతి రెడ్డిని మంగళవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వద్ద తమ సమస్యను విన్నవించగా సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే.. సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్నారు.తక్షణమే సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్య తీరును అడిగి తెలుసుకున్నారు. దీంతో సదరు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.అటు క్యాంపు కార్యాలయంలో వివిధ గ్రామాల నుండి ప్రజలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. పలువురు మర్యాదపూర్వకంగా కలుసుకోగా మరికొందరు గ్రామాల్లోని పలు సమస్యల పరిష్కారానికి వినతి పత్రం అందజేశారు. ఇందిరమ్మ ఇండ్లు, స్థానికంగా నెలకొన్న సమస్యలు తదితర విషయాల్లో...సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని పేర్కొన్నారు.

## జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా జి. రమాదేవి

**ముప్కాల్, ప్రజాజోతి అక్టోబర్ 6** ముప్కాల్ మండల కేంద్రానికి చెందిన జి. రమాదేవి జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికయ్యారు. ప్రస్తుతం ఆమె బాల్కొండ మండలం బస్సాపూర్ ప్రాథమిక పాఠశాలలో ఎస్జీటీ ఉపాధ్యాయురాలిగా విధులు నిర్వహిస్తున్నారు. అంతర్జాతీయ ఉపాధ్యాయ దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం నిజామాబాద్ జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వ సలహాదారు పి. సుదర్శన్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి, జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి సమక్షంలో జి. రమాదేవిని ఘనంగా సన్మానించారు.జిల్లా ఉత్తమ ఉపాధ్యాయురాలిగా ఎంపికైన సందర్భంగా తోటి ఉపాధ్యాయులు, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు ఆమెకు అభినందనలు తెలిపారు.



## కోటగిరి మండల ఓబీసీ మోర్చా అధ్యక్షులుగా కోయిగురు సాయిలు (పొట్టెన్న) ఎంపిక.



**కోటగిరి, అక్టోబర్ 6, ప్రజా జ్యోతి.** కోటగిరి మండల కేంద్రంలో బిజెపి ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు ప్రకాష్ పటేల్ వారి ఆధ్వర్యంలో మంగళవారం కోటగిరి మండల ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులుగా కోయుగురు సాయిలు ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వేముల నవీన్, ప్రధాన కార్యదర్శి వడ్ల శ్యామ్, భూత అధ్యక్షులు మామిడి శ్రీనివాస్, మామిడి సాయిలు, కర్నె పోశెట్టి లింగం, సాయిలు, వార్డ్ మెంబర్ గంగారెడ్డి నాగరాజు, రవి, వివిధ గ్రామాల బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బోధన్ పట్టణంలో స్మార్ట్ రేషన్ కార్డులు లబ్ధిదారులకు పంపిణీ చేసిన 15వ. వార్డు కౌన్సిలర్ గుమ్ముల అశోక్ రెడ్డి.



**ప్రజా జ్యోతి బోధన్ అక్టోబర్ 6.** బోధన్ పట్టణంలోని 15వ వార్డులో లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులు 15వ. వార్డు స్థానిక కౌన్సిలర్ గుమ్ముల అశోక్ రెడ్డి ఆధ్వర్యంలో రేషన్ కార్డుల పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్మార్ట్రేషన్ కార్డుల ద్వారా లబ్ధిదారులు ప్రభుత్వ రేషన్ సరుకులు మరింత సులభంగా పారదర్శకంగా అందే చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు అర్హులైన ప్రతి లబ్ధిదారునికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు.అందేలా కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు

# రేషన్ డీలర్ల ర్యాలీకి భారీగా తరలిరావాలి

**భవిష్యత్ సమస్యల పరిష్కారం కోసం ఉద్యమం**

**జిల్లా అధ్యక్ష, కార్యదర్శుల పిలుపు**

**కామారెడ్డి రూరల్ అక్టోబర్ 06 (ప్రజాజ్యోతి)** కామారెడ్డి జిల్లా రేషన్ డీలర్ల సమస్యల పరిష్కారం, తమ హక్కులు మరియు భవిష్యత్ ప్రయోజనాల కోసం బుధవారం కామారెడ్డి పట్టణంలో నిర్వహించనున్న రేషన్ డీలర్ల ర్యాలీకి జిల్లాలోని ప్రతి రేషన్ డీలర్ తప్పనిసరిగా హాజరు కావాలని జిల్లా రేషన్ డీలర్ల సంఘం నాయకులు పిలుపునిచ్చారు. జిల్లాలోని 24 మండలాల అధ్యక్ష, కార్యదర్శులు, జిల్లా కమిటీ సభ్యులు, రేషన్ డీలర్ మిత్రులు, అక్కలు, అన్నలు, తమ్ముళ్లు, చెల్లెళ్లందరూ ర్యాలీలో పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఉదయం 10 గంటలలోపు కామారెడ్డి పట్టణంలోని నిజాంసాగర్ చౌరస్తా వద్దకు చేరుకోవాలని సూచించారు. నిజాంసాగర్ చౌరస్తా నుంచి ర్యాలీ ప్రారంభమై కొత్త బస్టాండ్, అశోక్‌నగర్ కాలనీ మీదుగా కలెక్టర్ కార్యాలయం వరకు కొనసాగుతుందని తెలిపారు. అనంతరం కలెక్టర్ కార్యాలయం వద్ద తమ సమస్యలు, డిమాండ్లను అధికారుల దృష్టికి తీసుకెళ్లనున్నట్లు పేర్కొన్నారు.

**ర్యాలీకి పోలీసుల అనుమతి**

రేషన్ డీలర్ల ర్యాలీ నిర్వహణకు సంబంధించి మంగళవారం జిల్లా పోలీసు అధికారులకు యూనియన్ తరఫున లేఖ అందజేయగా, ర్యాలీ నిర్వహణకు పోలీసుల అనుమతి లభించిందని యూనియన్ నాయకులు తెలిపారు. శాంతియుతంగా, క్రమశిక్షణతో ర్యాలీ నిర్వహించి తమ ఐక్యతను చాటాలని కోరారు.

**ప్రతి డీలర్ హాజరు కావాలి**

ఈ ర్యాలీ ఏ ఒక్కరి కోసం కాదని, రేషన్ డీలర్ల భవిష్యత్ కోసం నిర్వహిస్తున్న కార్యక్రమమని నాయకులు పేర్కొన్నారు. ప్రతి మండలం నుంచి డీలర్లు తప్పనిసరిగా హాజరై తమ మద్దతును తెలియజేయాలని కోరారు. మండలాల వారీగా హాజరు నమోదు చేయనున్నట్లు తెలిపారు. ర్యాలీకి హాజరుకాని వారికి జిల్లా కమిటీ నిర్ణయం మేరకు జరిమానా విధించే అవకాశం ఉంటుందని వెల్లడించారు. రేషన్ డీలర్లందరూ ఈ కార్యక్రమాన్ని తమ సొంత కార్యక్రమంగా భావించి, సమయానికి నిజాంసాగర్ చౌరస్తాకు చేరుకుని ర్యాలీని విజయవంతం చేయాలని జిల్లా మాజీ అధ్యక్షుడు, ప్రస్తుత గౌరవ అధ్యక్షుడు గౌరిశెట్టి రాజు కోరారు. అలాగే జిల్లా ప్రధాన కార్యదర్శి సంతోష్ రావు మరియు కార్యవర్గ సభ్యులు కూడా ప్రతి డీలర్ తప్పనిసరిగా పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. "మన ఐక్యతే మన బలం.. మన భవిష్యత్ కోసం నిర్వహిస్తున్న ఈ ర్యాలీకి ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయాలి" అని రేషన్ డీలర్ల సంఘం నాయకులు పిలుపునిచ్చారు.



# కామారెడ్డిలో నార్కోటిక్స్ పోలీసుల ఆకస్మిక దాడులు

**దాడుల భయంతో కల్లు దుకాణాల మూసివేత.**

**. ఇద్దరు వ్యక్తుల అరెస్ట్**

**కామారెడ్డి రూరల్, అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి పట్టణంలో నార్కోటిక్స్ పోలీసులు నిర్వహించిన ఆకస్మిక తనిఖీలు కల్లు డిపోల నిర్వాహకుల్లో కలకలం రేపాయి. చట్టవిరుద్ధ కార్యకలాపాలు, కల్తీ కల్లు విక్రయాలపై నిఘాలో భాగంగా అధికారులు ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా పలు ప్రాంతాల్లో ఒక్కసారిగా తనిఖీలు చేపట్టినట్లు సమాచారం. దీంతో కల్లు డిపోల నిర్వాహకులు అప్రమత్తమై పలుచోట్ల దుకాణాలకు తాళాలు వేసి అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు తెలిసింది.

**ఇద్దరు వ్యక్తుల అదుపులోకి..**

నార్కోటిక్స్ పోలీసులు నిర్వహించిన తనిఖీల్లో బాలా గౌడ్, జీవన్ గౌడ్ అనే ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేసినట్లు సమాచారం. ఈ విషయం ఇతర కల్లు డిపోల నిర్వాహకులకు తెలియడంతో పట్టణంలోని పలు ప్రాంతాల్లో ఒక్కసారిగా పరిస్థితులు మారిపోయాయి. పోలీసులు తమ డిపోల వద్దకు కూడా వస్తారనే అనుమానంతో కొంతమంది నిర్వాహకులు ముందుగానే దుకాణాలను మూసివేసినట్లు సమాచారం.

**నంబర్-1, నంబర్-2 డిపోల వద్ద తాళాలు**

పోలీసుల తనిఖీల సమాచారం ముందుగానే చేరడంతో సెకండ్ డిపో పరిధిలోని పలువురు నిర్వాహకులు దుకాణాలను మూసివేసి వెళ్లిపోయినట్లు తెలిసింది. అదే సమయంలో ఈ సమాచారం నంబర్-1 డిపోకు చేరడంతో అక్కడి నిర్వాహకులు కూడా అప్రమత్తమయ్యారు. పోలీసులు తనిఖీలకు చేరుకునేలోపే కొన్ని దుకాణాలకు తాళాలు పడిపోయాయి. నంబర్-1 డిపోకు చెందిన ఒక నిర్వాహకుడు కూడా దుకాణానికి తాళం వేసి అక్కడి నుంచి వెళ్లిపోయినట్లు సమాచారం. అధికారులు అక్కడికి చేరుకునే సమయానికి కొన్ని దుకాణాలు ఖాళీగా కనిపించినట్లు తెలిసింది.





**శివారు ప్రాంతాలకూ వ్యాపించిన ప్రభావం**

కామారెడ్డి పట్టణంలో నార్కోటిక్స్ పోలీసుల తనిఖీల విషయం చుట్టుపక్కల ప్రాంతాలకు కూడా వేగంగా వ్యాపించింది. దేవునిపల్లి, రామేశ్వర్‌పల్లి, భిక్కనూరు తదితర ప్రాంతాల్లోని కల్లు దుకాణాల నిర్వాహకులు సైతం అప్రమత్తమైనట్లు సమాచారం. తమ దుకాణాలపై కూడా తనిఖీలు జరిగే అవకాశం ఉందన్న అనుమానంతో పలుచోట్ల దుకాణాలను మూసివేసినట్లు తెలిసింది.

**నిబంధనల ఉల్లంఘనపై నిఘా**

కల్లు విక్రయ కేంద్రాల్లో నిబంధనల అమలు, అక్రమ కార్యకలాపాలు, కల్తీ కల్లు విక్రయాలపై అధికారులు నిఘా పెంచినట్లు ఈ తనిఖీలతో స్పష్టమవుతోంది. వరుసగా నిర్వహిస్తున్న తనిఖీలతో కల్లు డిపోల నిర్వాహకుల్లో ఆందోళన నెలకొంది. అధికారులు మరిన్ని ప్రాంతాల్లోనూ తనిఖీలు నిర్వహించే అవకాశం ఉందన్న ప్రచారం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. అయితే తాజా తనిఖీల్లో పట్టుబడిన వారి వద్ద ఏ మేరకు అక్రమ పదార్థాలు లేదా నిబంధనలకు విరుద్ధమైన వస్తువులు లభించాయన్న వివరాలు అధికారికంగా వెల్లడించాల్సి ఉంది. నార్కోటిక్స్ పోలీసుల తదుపరి చర్యలపై పట్టణ ప్రజల్లోనూ ఆసక్తి నెలకొంది.

# దక్షిణ మధ్య క్షేత్రస్థాయి మహోత్సవంలో శ్రీ సరస్వతీ విద్యామందిర్ విద్యార్థుల ప్రతిభ

**మెరిసిన శ్రీ సరస్వతీ విద్యామందిర్ విద్యార్థుల ప్రతిభ**

**క్షేత్రస్థాయి పోటీల్లో సత్తా.. జాతీయ స్థాయికి యక్షిత ఎంపిక**

**కామారెడ్డి రూరల్, అక్టోబర్ 6 (ప్రజా జ్యోతి)** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని శ్రీ సరస్వతీ విద్యామందిర్ హైస్కూల్ విద్యార్థులు విద్యారంగంలో తమ ప్రతిభను మరోసారి చాటుకున్నారు. విజయవాడలో రెండు రోజుల క్రితం నిర్వహించిన దక్షిణ మధ్య క్షేత్రస్థాయి గణిత, విజ్ఞాన మరియు సాంస్కృతిక మహోత్సవంలో కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన విద్యార్థులు పాల్గొనగా.. కామారెడ్డికి చెందిన శ్రీ సరస్వతీ విద్యామందిర్ విద్యార్థులు పలు విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి ప్రథమ, ద్వితీయ స్థానాలను కైవసం చేసుకున్నారు. ఈ పోటీల్లో పాఠశాలకు చెందిన 10వ తరగతి విద్యార్థిని యక్షిత కిశోర వర్గం పీపీటీ విభాగంలో ప్రథమ స్థానం సాధించి జాతీయ స్థాయి పోటీలకు ఎంపికై పాఠశాల ఖ్యాతిని ఇనుమడింపజేసింది. ఇదే విధంగా సన్నిధి 10వ తరగతి విద్యార్థిని కిశోర వర్గం సైన్స్ మోడల్ విభాగంలో ద్వితీయ స్థానం సాధించింది. అలాగే అనూహ్య సైన్స్ 11 ఎక్స్‌పెరిమెంట్ విభాగంలో ద్వితీయ స్థానం సాధించి తన ప్రతిభను చాటింది. మరో 10వ తరగతి విద్యార్థిని శ్రీ వైష్ణవి కిశోర వర్గంలోని సమకాలీన అంశాల విభాగంలో ద్వితీయ స్థానం సాధించింది. దీంతో పాఠశాల విద్యార్థులు పలు విభాగాల్లో ప్రతిభ కనబరిచి మూడు రాష్ట్రాల స్థాయిలో తమ సత్తాను చాటినట్లయింది.

విద్యార్థుల ప్రతిభపై పాఠశాల ప్రధానాచార్యులు శ్రీ నల్ల నాగభూషణం, అకాడమిక్ ప్రిన్సిపల్ శ్రీ నాగేష్ హర్షం వ్యక్తం చేశారు. విద్యార్థులు క్రమశిక్షణతో, పట్టుదలతో సాధన చేయడం వల్లే ఈ విజయాలు సాధ్యమయ్యాయని పేర్కొన్నారు. ముఖ్యంగా యక్షిత జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక కావడం పాఠశాలకు, కామారెడ్డి జిల్లాకు గర్వకారణమని తెలిపారు.

**విద్యార్థులకు ఘన అభినందనలు**

దక్షిణ మధ్య క్షేత్రస్థాయి పోటీల్లో ప్రథమ, ద్వితీయ స్థానాలు సాధించిన విద్యార్థులను పాఠశాల మేనేజ్‌మెంట్ కమిటీ సభ్యులు, ప్రధానాచార్యులు, అకాడమిక్ ప్రిన్సిపల్, ఆచార్య బృందం అభినందించారు. విద్యార్థులు ఇదే స్ఫూర్తితో ముందుకు సాగుతూ భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు. జాతీయ స్థాయికి ఎంపికైన యక్షితకు ప్రత్యేక అభినందనలు తెలియజేస్తూ, జాతీయ స్థాయిలోనూ ఉత్తమ ప్రతిభ కనబరచాలని కోరారు.







# పాఠశాలలో మౌలిక సదుపాయాలను కల్పించండి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 06(ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలంలోని మద్దికుంట ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఎదుర్కొంటున్న టువంటి మరుగుదొడ్ల సమస్య మరియు మూత్రశాల సమస్యల పై జిల్లా విద్యాధికారి మల్లికార్జున్ ను మంగళవారం పాఠశాల సిబ్బంది. మర్యాదపూర్వకంగా కలిసి సమస్య పరిష్కారం కోసం వినతి పత్రాన్ని సమర్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాలకిషన్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నూతనంగా కొలువుదీరిన సహకార సంఘం సభ్యులు



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి అక్టోబర్ 05(ప్రజా జ్యోతి)** రామారెడ్డి మండలం ఎల్లారెడ్డి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతనంగా మంగళవారం చైర్ పర్సన్ సమక్షంలో సభ్యులతో నూతన పాలకవర్గం ఏర్పాటు చేయడం జరిగింది. ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్మోహన్ రావు కృషితో ఈ యొక్క పాలకవర్గం నిరంతరం రైతులకు అండగా ఉంటూ రైతు శ్రేయస్సు కొరకు పాటుపడుతూ ప్రజల సంక్షేమం కోసం అభివృద్ధి పథంలో ఈ యొక్క సహకార సంఘాన్ని నడిపించాలని దృఢ సంకల్పంతో ఈ యొక్క బాధ్యతలు చేపట్టిన చైర్పర్సన్ లింగా గౌడ్, నూతన పర్సన్ సభ్యులు, సీఈవో లింగమూర్తి, నూతన కమిటీ పాలకవర్గానికి ప్రత్యేక అభినందనలు తెలుపుతూ సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు. చైర్ పర్సన్ కామారెడ్డి రవి గౌడ్, బిపేట నర్సింలు, సిబ్బంది బుస నవీన్, రైతులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సొసైటీ నూతన పాలకవర్గం ప్రమాణ స్వీకారం



**అధ్యక్షుడి తోపాటు12 మంది పాలకవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం**

**రైతులకు అందుబాటులో ఉంటూ మెరుగైన సేవలందిస్తా.**

**నూతన చైర్మన్ నాగం గంగారాం**

**ఎల్లారెడ్డి, అక్టోబర్ -6(ప్రజా జ్యోతి )** ఎల్లారెడ్డి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం నూతన పాలకవర్గం సోసైటీ కార్యాలయంలో మంగళవారం ప్రమాణ స్వీకారం చేసింది. ఎల్లారెడ్డి క్లస్టర్ సహకార సంఘం అసిస్టెంట్ రిజిస్ట్రార్ అధికారి లక్ష్మణ్ సమక్షంలో సొసైటీ నూతన అధ్యక్షుడు మున్సిపల్ పరిధిలోని నాలుగోవ వార్డు దేవున్ పల్లికి చెందిన నాగం గంగారాం, తోపాటు నియామకమైన 12 మంది డైరెక్టర్లు ప్రమాణ స్వీకారం చేశారు. నూతన పాలకవర్గంలో చైర్మన్ గా నాగం గంగారాం, డైరెక్టర్లు ఎల్లా సంజీవరెడ్డి,కుర్మా బీరప్ప, కర్రె నరాగౌడ్, చిన్నం శ్రీనివాస్ రెడ్డి,మామిడి ప్రమీల, బయ్యాని సందీప్ కుమార్, గుడిపల్లి వరలక్ష్మి, పుట్టి సుశీల , పోలీస్ నాగరాజు ,లంబాడి పుల్ సింగ్, రొంపల్లి శిద్దయ్య, కర్రెన అంజయ్యలు ప్రమాణస్వీకారం చేశారు. ఈ సందర్భంగా నూతన పాలకవర్గ సభ్యులను పూలమాలలతో, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా నూతన చైర్మన్ నాగం గంగారాం మాట్లాడుతూ ... రైతులకు ఎల్ల వేళలా అందుబాటులో ఉంటూ సేవలందిస్తానని, సహకార సంఘం అభివృద్ధి లక్ష్యంగా నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. తనను అధ్యక్షుడిగా నియామకం చేసిన ఎల్లారెడ్డి ఎమ్మెల్యే మదన్ మోహన్ రావుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో, సొసైటీ సీఈవో విశ్వనాథ్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కురుమ సాయిబాబా,ఆయా గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# పీపీసీ సెంటర్ల నిర్వహణపై శిక్షణ

**ఎల్లారెడ్డి, అక్టోబర్ 6:(ప్రజా జ్యోతి )**ఎల్లారెడ్డి మండలంలోని ఐకేపీ పీపీసీ సెంటర్ల కమిటీ సభ్యులు, బుక్ కీపర్లు, సెంటర్ ఇన్‌ఛార్జ్‌లకు మంగళవారం శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. పీపీసీ సెంటర్ నిర్వహణ, బుక్ కీపింగ్, మౌలిక వసతుల నిర్వహణపై జిల్లా మార్కెటింగ్ సీఆర్పీలు పుష్ప, భాగ్యలు పూర్తి మెళు కువలు నేర్పించారు. ఈ సందర్భంగా ఏపీఎం రామనారాయణ గౌడ్ మాట్లాడుతూ.. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా, రైతులకు లాభం జరిగేలా సెంటర్ల నిర్వహణ ఉండాలన్నారు. తాము తనిఖీకి వచ్చినప్పుడు రైతువారీ వివరాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతులు దళారులను నమ్మకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



# డీడీలు కట్టి ఏడు నెలలు.. ట్రాన్స్‌ఫార్మర్ మాత్రం బిగిస్తలే?

**మంజూరైన పోల్స్, ట్రాన్స్‌ఫార్మర్‌కు మోక్షమెప్పుడో..**

**సీరియల్ నంబర్ 5 తర్వాత వారికి ముందుగా బిగింపు..**

**విద్యుత్ శాఖ అధికారుల తీరుపై రైతు ఆవేదన**





**కామారెడ్డి రూరల్ అక్టోబర్ 6 (ప్రజాజ్యోతి)** విద్యుత్ కనెక్షన్ కోసం డీడీలు చెల్లించి ఏడు నెలలు గడుస్తున్నా.. మంజూరైన ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయకపోవడంతో ఉత్తునూర్ గ్రామానికి చెందిన రైతు వాడికరి కిషన్‌రావు తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు. తనకు విద్యుత్ కనెక్షన్ కోసం అవసరమైన ప్రక్రియ పూర్తయి, ట్రాన్స్‌ఫార్మర్ మంజూరుతో పాటు విద్యుత్ స్తంభాలు సైతం మంజూరైనప్పటికీ ఇప్పటివరకు ట్రాన్స్‌ఫార్మర్ బిగించకపోవడంపై ఆయన ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.

ఏడు నెలలుగా ఎదురుచూపులు వ్యవసాయానికి విద్యుత్ కనెక్షన్ పొందేందుకు నిబంధనల ప్రకారం డీడీలు చెల్లించినట్లు రైతు చెబుతున్నాడు. డీడీలు చెల్లించి సుమారు ఏడు నెలలు గడిచినా విద్యుత్ కనెక్షన్ మాత్రం అందలేదని వాపోతున్నాడు. తనకు ట్రాన్స్‌ఫార్మర్ మంజూరైందని, అవసరమైన పోల్స్ కూడా మంజూరయ్యాయని, అయినప్పటికీ అధికారులు ట్రాన్స్‌ఫార్మర్‌ను ఏర్పాటు చేయడంలో ఎందుకు జాప్యం చేస్తున్నారో అర్థం కావడం లేదని పేర్కొంటున్నాడు.

**సీరియల్ క్రమం పాటించడం లేదా?**

విద్యుత్ కనెక్షన్ల కోసం సీరియల్ నంబర్ ప్రకారం పనులు చేపట్టాల్సి ఉండగా.. తన సీరియల్ నంబర్ కంటే తర్వాత ఉన్న రైతులకు ముందుగా ట్రాన్స్‌ఫార్మర్లు బిగిస్తున్నారని కిషన్‌రావు ఆరోపిస్తున్నాడు. తన సీరియల్ నంబర్ 5 తర్వాత ఉన్న వారికి ముందుగా కనెక్షన్లు ఇస్తున్నారని, మరి తనకు ఎందుకు జాప్యం చేస్తున్నారో అధికారులు స్పష్టం చేయాలని కోరుతున్నాడు.

"డబ్బులు కట్టి ఏడు నెలలు అవుతోంది. ట్రాన్స్‌ఫార్మర్ మంజూరైంది. పోల్స్ కూడా మంజూరయ్యాయి. అయినా ఇప్పటివరకు ఎందుకు బిగించడం లేదు?" అంటూ రైతు ప్రశ్నిస్తున్నాడు. డీడీలు చెల్లించి నెలల తరబడి వేచి చూస్తున్న రైతులకు ఒక విధానం, ఆ తర్వాత వచ్చిన వారికి మరో విధానం ఎందుకు అమలు చేస్తున్నారో చెప్పాలని కోరుతున్నాడు.

**వ్యవసాయానికి విద్యుత్ లేక ఇబ్బందులు**

వ్యవసాయ పనులకు విద్యుత్ కనెక్షన్ అత్యవసరమని, సమయానికి విద్యుత్ అందకపోవడంతో రైతులు పలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కిషన్‌రావు పేర్కొంటున్నాడు. పంటల సాగు సమయంలో విద్యుత్ కనెక్షన్ కోసం నెలల తరబడి ఎదురుచూడాల్సి రావడం వల్ల వ్యవసాయ పనులు ఆలస్యమయ్యే పరిస్థితి ఏర్పడుతోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నాడు.

**ఉన్నతాధికారులు స్పందించాలని విజ్ఞప్తి**

ఈ వ్యవహారంపై విద్యుత్ శాఖ ఉన్నతాధికారులు స్పందించి, తన దరఖాస్తు, డీడీ చెల్లింపు తేదీ, సీరియల్ నంబర్, ట్రాన్స్‌ఫార్మర్ మంజూరు వివరాలను పరిశీలించాలని రైతు కోరుతున్నాడు. సీరియల్ క్రమం ప్రకారం కనెక్షన్లు ఎందుకు ఇవ్వడం లేదో స్పష్టం చేయడంతో పాటు, తనకు మంజూరైన ట్రాన్స్‌ఫార్మర్‌ను వెంటనే బిగించి విద్యుత్ కనెక్షన్ అందించాలని విజ్ఞప్తి చేస్తున్నాడు. అదేవిధంగా తన తర్వాత సీరియల్ ఉన్న వారికి ముందుగా ట్రాన్స్‌ఫార్మర్లు ఏర్పాటు చేసినట్లయితే అందుకు గల కారణాలను అధికారులు వెల్లడించాలని కోరుతున్నాడు. విద్యుత్ శాఖలో కనెక్షన్ల మంజూరు, ట్రాన్స్‌ఫార్మర్ల ఏర్పాటు ఏ ప్రాతిపదికన జరుగుతుందో రైతులకు స్పష్టత ఇవ్వాలని, ఈ అంశంపై ఉన్నతాధికారులు విచారణ జరిపి సమస్యను పరిష్కరించాలని కిషన్‌రావు కోరుతున్నాడు.

# మాదిగ హక్కుల దండోరా జిల్లా కన్వీనర్‌గా సుంకరి శ్రీనివాస్

**మాదిగలకు చట్టసభల్లో జనాభా**

**దామాషా ప్రకారం ప్రాతినిధ్యం కల్పించాలి**

**గవర్నర్ కోటా ఎమ్మెల్సీగా డాక్టర్**

**పెరుమాండ్ల రామకృష్ణకు అవకాశం ఇవ్వాలి**

**మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు రేగుంట సునీల్**





**కామారెడ్డి రూరల్ అక్టోబర్ 06 (ప్రజాజ్యోతి)** మాదిగ హక్కుల దండోరా కామారెడ్డి జిల్లా కన్వీనర్‌గా సుంకరి శ్రీనివాస్‌ను నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రేగుంట సునీల్ తెలిపారు. మంగళవారం కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఆర్అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా రేగుంట సునీల్ మాట్లాడుతూ.. చట్టసభల్లో మాదిగ జనాభా దామాషా ప్రకారం వారికి రావాల్సిన న్యాయమైన వాటా, ప్రాతినిధ్యం దక్కడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. గత పార్లమెంట్, రాజ్యసభ స్థానాల్లో మాదిగలకు తగిన ప్రాతినిధ్యం లభించలేదన్నారు. మాదిగల రాజకీయ ప్రాతినిధ్యాన్ని మరింత పెంచాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. త్వరలో భర్తీ కానున్న గవర్నర్ కోటా ఎమ్మెల్సీ స్థానంలో పెద్దోళ్ల డాక్టర్ అయిన డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణకు అవకాశం కల్పించి పెద్దల సభకు పంపాలని కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి విజ్ఞప్తి చేశారు. మాదిగ సామాజిక వర్గానికి చెందిన అర్హులైన నాయకులకు చట్టసభల్లో అవకాశం కల్పించడం ద్వారా వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లే అవకాశం ఉంటుందని అన్నారు.

**నూతన నియామకాలు**

మాదిగ హక్కుల దండోరా సంస్థను గ్రామస్థాయి నుంచి జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు మరింత బలోపేతం చేసేందుకు నూతన నియామకాలు చేపట్టినట్లు రేగుంట సునీల్ తెలిపారు. కామారెడ్డి జిల్లా కన్వీనర్‌గా సుంకరి శ్రీనివాస్, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా సుంకపాక చంద్రం, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలిగా దొమ్మటి లలిత, జిల్లా ఉపాధ్యక్షురాలిగా మెట్టు సావిత్రిని నియమించినట్లు వెల్లడించారు. నూతనంగా నియమితులైన నాయకులు మాదిగ హక్కుల సాధన కోసం ఐక్యంగా పనిచేయాలని, సామాజిక, రాజకీయ రంగాల్లో మాదిగలకు సముచిత ప్రాతినిధ్యం కల్పించేందుకు కృషి చేయాలని ఆయన సూచించారు. మాదిగల హక్కులు, సమస్యలపై నిరంతరం పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మాదిగ హక్కుల దండోరా జాతీయ సమన్వయకర్త అందేల భవానిరెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు సుంకపాక చంద్రం, ఉమ్మడి జిల్లా మహిళా ఇన్‌చార్జి ఆదరి సరిత, నాయకులు సాయిలు, కొండి రవి, సావిత్రి, శ్రీనివాస్, మార్క్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## ఆటో సంక్షేమ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలి



**ఎల్లారెడ్డి, అక్టోబర్ 6(ప్రజా జ్యోతి )** ఆటో సంక్షేమ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలని తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ల జేఏసీ డిమాండ్ చేసింది. సంక్షేమ బోర్డులేని విందులు తమకు అవసరం లేదని, ప్రభుత్వం ఆటో యూనియన్లకు ఇచ్చిన విందును వ్యతిరేకిస్తున్నామని తెలంగాణ రాష్ట్ర ఆటో యూనియన్ల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు మంద రవికుమార్ అన్నారు. కామారెడ్డి జిల్లా అధ్యక్షులు ఉమర్‌ఖాన్ అధ్యక్షతన ఎల్లారెడ్డి కేంద్రంలో మంగళవారం జిల్లా అత్యవసర సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు మంద రవికుమార్ మాట్లాడుతూ.. కృతజ్ఞతగా ఆటో డ్రైవర్లు అందరూ డబ్బులు పోగుచేసుకొని ప్రభుత్వ పెద్దలకే విందు ఏర్పాటు చేస్తామని, ముందు ఆటో సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. త్వరలో హైదరాబాద్‌లో భారీ స్థాయిలో సదస్సు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుగూడాల సాయిలు, డిప్యూటీ ప్రధాన కార్యదర్శి సతీష్ విశ్వకర్మ, మెదక్ జిల్లా అధ్యక్షుడు ఎండీ జఫీర్, రాష్ట్ర కార్యదర్శి ఎస్.డి. యూనూస్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వి. సురేందర్, జిల్లా నాయకులు వి. అంజన్న, ఎండీ రహీం, హంజా, ఎం. శ్యామ్, కె. రాములు, కృష్ణ గౌడ్, బి. శ్రీనివాస్ గౌడ్, చక్రధర్ రావు, వి. రాం, సంజయ్ చారి, సోషల్ మీడియా జిల్లా ఇంచార్జి షఫీద్దీన్ తదితరులు పాల్గొన్నారు. సమావేశంలో దాదాపు 100 మంది ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

## గాంధారిలో బాహ్య మూల్యాంకనం, ఎస్ఏ-1 పరీక్షల పరిశీలన






**గాంధారి, అక్టోబరు 6 (ప్రజాజ్యోతి)** గాంధారి మండల కేంద్రంలోని స్థానిక ఉన్నత పాఠశాలలో జరుగుతున్న 9వ తరగతి బాహ్య మూల్యాంకన ప్రక్రియను జిల్లా విద్యాశాఖ అధికారి మల్లికార్జున్ పరిశీలించారు. విద్యార్థుల ప్రతిభను అంచనా వేసే విధానం, మూల్యాంకన ప్రక్రియను పరిశీలించి ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. అనంతరం పాఠశాలలో నిర్వహిస్తున్న ఎస్ఏ-1 పరీక్షలను పరిశీలించారు. పరీక్షల నిర్వహణ తీరుతోపాటు విద్యార్థుల హాజరు, విద్యా ప్రమాణాలను ఆయన పరిశీలించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాల పెంపునకు ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని సూచించారు. మధ్యాహ్న భోజన వంటగదిని పరిశీలించి భోజనం నాణ్యత, పరిశుభ్రతపై సంబంధిత ఏజెన్సీ నిర్వాహకులకు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ శ్రీహరి, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు మల్లేష్, ఉపాధ్యాయులు, సీఆర్‌పీ రాజు, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## సొంత అవసరాలకు పంచాయతీ ట్రాక్టర్




**అధికార సర్పంచ్ ఇష్టారాజ్యం..?**

**డోంగ్లీ అక్టోబర్ 06 (ప్రజాజ్యోతి)** గ్రామాల్లోని మౌలిక సదుపాయాల కోసం.. ప్రభుత్వం గ్రామ పంచాయతీలకు చెత్త సేకరణ నిమిత్తం ట్రాక్టర్, వాటర్ ట్యాంకర్ పంపిణీ చేసింది. దీంతో గ్రామాల్లోని చెత్తను డంపింగ్ తరలించడంతో పాటు హరితహారం, ప్రకృతి వనం లాంటి మొక్కలకు ట్యాంకర్ ద్వారా నీటిని సరపరా చేయాలనే ఉద్దేశంతో గ్రామపంచాయతీ కార్యాలయాలకు ట్రాక్టర్లను ప్రభుత్వం మంజూరు చేసింది. కానీ, దీనికి భిన్నంగా సర్పంచ్ ఆ ట్రాక్టర్ల ను వ్యక్తిగత అవసరాలకు, వారి అనుచరులకు సంబంధించిన వారికి ఆ ట్రాక్టర్ ను ఉపయోగించుకుంటున్నారు.

**తాజాగా..!**

కామారెడ్డి జిల్లా డోంగ్లీ మండలంలోని లింబూర్ గ్రామంలో జరిగింది సర్పంచ్ సుజాత శివ రెడ్డి గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ను సొంత అవసరాలకు వాడుకున్నారు. మంగళవారం గ్రామంలో ఇంటి పనికి వినియోగించుకున్నారు. గ్రామంలో వ్యక్తిగత అవసరాలకు, గ్రామ పంచాయతీ ట్రాక్టర్ తన సొంత ట్రాక్టర్ ల ఉపయోగిస్తున్నట్టు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు అని విశ్వసనీయ సమాచారం ..? సర్పంచ్ పై చర్యలు తీసుకోవాలని గ్రామ ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

## 6భద్రకాళి అమ్మవారి శరన్నవరాత్రి ఉత్సవాల భద్రతా ఏర్పాట్లను పర్యవేక్షించిన సీపీ ఎన్. శ్వేతా,

**వరంగల్ :** వరంగల్ నగరంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ భద్రకాళి దేవస్థానంలో ఈ నెల 11 వ తేదీ నుండి ప్రారంభం కానున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాల ముందస్తు భద్రతా ఏర్పాట్లను వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేతా ఈరోజు క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

ఉత్సవాల సందర్భంగా రాష్ట్రం నలుమూలల నుండి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీస్ శాఖ తరపున చేపడుతున్న చర్యలను సిపి గారు స్వయంగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆలయ పరిసరాలు, క్యూలైన్లు, పార్కింగ్ స్థలాలు మరియు భద్రతా విభాగాలను క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ జోన్ డీసీపీ ధార కవిత, అడిషనల్ డీసీపీ (అడ్మినిస్ట్రేషన్) రాయల ప్రభాకర్ రావు, హన్మకొండ ఏసీపీ నర్సింహారావు, ట్రాఫిక్ ఏసీపీ టి.సత్యనారాయణ, మట్టెవాడ, ఇంతేజర్ గంజ్, మిల్స్ కాలనీ ఇన్స్పెక్టర్లు, ఆలయ పాలక మండలి, అర్చకులు పాల్గొన్నారు.

## సైబర్ క్రైమ్ ఫిర్యాదుపై తక్షణమే స్పందించి విచారణ వేగవంతం చేయాలి:

**ఎస్పీ అశోక్ కుమార్**

**సైబర్ నేరాల దర్యాప్తు , కేసుల పురోగతి పై ఎస్పీ సమీక్షా సమావేశం.....**

**జగిత్యాల** సైబర్ నేరాలపై అందే ప్రతి ఫిర్యాదుకు తక్షణమే స్పందించి, కేసుల దర్యాప్తును వేగవంతం చేసి బాధితులకు సత్వర న్యాయం అందేలా అధికారులు సమర్థవంతంగా పనిచేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్, అన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సైబర్ నేరాల దర్యాప్తు, కేసుల పురోగతిపై పోలీస్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో నమోదవుతున్న సైబర్ క్రైమ్ కేసులు, దర్యాప్తు పురోగతి, నిందితుల గుర్తింపు, అరెస్టులు, బాధితులకు అందుతున్న సహాయ చర్యలపై ఎస్పీ సమీక్షించారు. పెండింగ్‌లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేసి నిందితులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన సైబర్ కేసులను సీఐలు ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. సైబర్ నేరాల దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానం, డిజిటల్ ఆధారాలు సమర్థవంతంగా వినియోగించాలని సూచించారు. ఇతర రాష్ట్రాలకు చెందిన నిందితులను గుర్తించేందుకు ఆయా రాష్ట్రాల పోలీస్ శాఖలతో సమన్వయం చేసుకుని అవసరమైతే ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అక్టోబర్ 2026ను జాతీయ సైబర్ భద్రత అవగాహన మాసంగా పాటిస్తున్న సందర్భంగా, సైబర్ నేరాల నివారణపై ప్రజల్లో అవగాహన కల్పించేందుకు రూపొందించిన ప్రత్యేక పోస్టర్లను ఎస్పీ గారు ఆవిష్కరించారు. "ఖజీబీబవ. ఢ్త్రతినిని. ఎవతీతిటఎ." అనే సందేశాన్ని ప్రతి ఒక్కరూ పాటించాలని సూచించారు. అనుమానాస్పద కాల్, సందేశం, లింక్ లేదా ఆన్‌లైన్ ఆఫర్ వచ్చినప్పుడు తొందరపడి స్పందించకుండా ఆగి, ఆలోచించి, అధికారిక మార్గాల ద్వారా ధృవీకరించిన తర్వాతే చర్య తీసుకోవాలని అన్నారు. సైబర్ మోసానికి గురైన వెంటనే ఆలస్యం చేయకుండా 1930 సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్కు ఫిర్యాదు చేయాలని, అలాగే ఇఎవతీఇతీతిఎవ.ఐనీల.తిని ద్వారా ఆన్‌లైన్‌లో ఫిర్యాదు చేయవచ్చని తెలిపారు. మోసం జరిగిన వెంటనే ఫిర్యాదు చేయడం ద్వారా మోసపోయిన నగదును నిలిపివేసే అవకాశం ఎక్కువగా ఉంటుందని పేర్కొన్నారు.

## శాశ్వత పరిష్కారమే కూటమి లక్ష్యం.

**రాజముద్ర తో పట్టాల పంపిణీ.**

**మడకం బాపన్న దొర రాష్ట్ర టీడీపీ ఎస్టీ సెల్ ఉపాధ్యక్షులు**

**రంపచోడవరం :** ఊట్ల గ్రామ పంచాయతీ రామాలయం వద్ద రంపచోడవరం నియోజకవర్గం శాసన సభ్యురాలు మిరియాల శిరీష దేవి గారి సూచనల మేరకు రాజముద్రతో పట్టాదారు పాస్ పుస్తకాలు పంపిణీ చేయడం జరిగిందని తెలియజేస్తూ శాశ్వత పరిష్కారమే కూటమి లక్ష్యమని చంద్రన్న ముందుచూపు ఆలోచనలతో రైతులందరూ ఆనంద వ్యక్తం చేయడం చాలా

## గాంధారిలో గుడుంబాపై ఎక్సైజ్ దాడులు





**గాంధారి, అక్టోబరు 6 (ప్రజాజ్యోతి)** గుడుంబా తయారీ, విక్రయాలపై ఎక్సైజ్ అధికారులు కొరడా ఝుళిపించారు. ఎక్సైజ్ సూపరింటెండెంట్ కామారెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం గాంధారి మండలంలోని రాంపూర్‌గడ్డ తండాలో ఎక్సైజ్ అధికారులు దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా 4 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకోవడంతో పాటు గుడుంబా తయారీకి సిద్ధంగా ఉంచిన 115 లీటర్ల బెల్లం పానకాన్ని ధ్వంసం చేశారు. గుడుంబా విక్రయిస్తున్నట్లు గుర్తించిన రాంపూర్‌గడ్డకు చెందిన బానోతు కేళీ (63)పై కేసు నమోదు చేసినట్లు ఎక్సైజ్ సీఐ మంగమ్మ తెలిపారు. గుడుంబా తయారీ, విక్రయాలపై నిరంతరం నిఘా కొనసాగుతుందని ఆమె పేర్కొన్నారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ సీఐ మంగమ్మ, కామారెడ్డి డీటీఎఫ్ సీఐ వి. శ్రీనివాసులు, సిబ్బంది సోమయ్య, అమృత్‌రెడ్డి, శంకర్, రాజు, అనిల్, నాగరాజు, శ్యామల పాల్గొన్నారు.

## ఖరీఫ్ ఎరువుల పంపిణీ విజయవంతం, పకడ్బందీగా ఎరువుల సరఫరా

గత ఖరీఫ్ తో పోల్చుకుంటే 35 వేల టన్నుల వాడకం తక్కువఖరీఫ్ సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా ఎరువుల పంపిణీ విజయవంతంగా జరిగిందని వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. రైతులకు ఎరువుల కొరత రాకుండా ముందస్తుగానే ఎరువులను పొజిషన్ చేయడం, షిప్‌మెంట్లను వేగంగా రాష్ట్రానికి తీసుకురావడం, ఫెర్టిలైజర్ యాప్ ద్వారా పంపిణీని పర్యవేక్షించడం వంటి చర్యలతో ఎరువుల పంపిణీని సక్రమంగా నిర్వహించామని మంత్రి పేర్కొన్నారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభానికి ముందుగానే ఎరువుల లభ్యతపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించిందని మంత్రి తెలిపారు. రైతులకు ఎరువుల కొరత రాకుండా ముందస్తుగానే స్టాక్స్‌ను పొజిషన్ చేయడంతో పాటు, దిగుమతి చేసుకునే ఎరువుల విషయంలో షిప్‌యార్డుల వద్ద ప్రత్యేక అధికారులను నియమించి కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం సమన్వయం చేశామని చెప్పారు. షిప్‌మెంట్లు ఆలస్యం కాకుండా సంబంధిత అధికారులను సమన్వయం చేస్తూ, షిప్‌యార్డుల నుంచి రాష్ట్రానికి ఎరువులు త్వరితగతిన చేరేలా చర్యలు తీసుకున్నామని వివరించారు.?ఫెర్టిలైజర్ యాప్‌తో పంపిణీలో పారదర్శకత...కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఫెర్టిలైజర్ యాప్‌ను తెలంగాణ ప్రభుత్వం విజయవంతంగా అమలు చేసి, ఎరువుల పంపిణీ ప్రక్రియను డిజిటల్ విధానంలోకి తీసుకువచ్చామని మంత్రి తెలిపారు. ఈ విధానం ద్వారా ఎక్కడ ఎంత ఎరువుల నిల్వ ఉంది.. ఎంత పరిమాణంలో బుకింగ్ జరిగింది..

# బిజినెస్

# భారత ఆటో రంగంలో సునామీ.. సెప్టెంబర్ సేల్స్‌లో ఆల్‌టైమ్ రికార్డు

భారత ఆటోమొబైల్ రంగం సెప్టెంబర్ నెలలో ఆల్‌టైమ్ రికార్డు సృష్టించింది. పండుగ సీజన్ ప్రారంభం కావడంతో వినియోగదారుల నుంచి బలమైన డిమాండ్ కనిపించింది. దాంతో దేశీయ ఆటోమొబైల్ రిటైల్ అమ్మకాలు రికార్డు స్థాయిలో 25,36,920 యూనిట్లకు చేరాయి. గత ఏడాది సెప్టెంబర్‌తో పోలిస్తే ఇది 31.82 శాతం అధికంగా ఉందని లెక్కలు చెబుతున్నాయి. 'ఫెడరేషన్ ఆఫ్ ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్స్ తాజాగా విడుదల చేసిన గణాంకాలలో ఈ వివరాలను వెల్లడించింది. ఆగస్టు నెలతో పోల్చినా అమ్మకాలు 4.69 శాతం పెరిగాయి. భారత ఆటో పరిశ్రమ చరిత్రలో ఒకే నెలలో, ముఖ్యంగా సెప్టెంబర్‌లో ఈ స్థాయిలో అమ్మకాలు నమోదు కావడం ఇదే తొలిసారి అని ఫీూణూ తెలిపింది. అయితే ఈ 31.82 శాతం వార్షిక వృద్ధిని కొంత జాగ్రత్తగా చూడాలని హెచ్చరించింది. గత ఏడాది సెప్టెంబర్ 2025లో జీఎస్టీ 2.0 అమలు కానుందన్న ఊహాగానాలతో చాలామంది వాహనాల కొనుగోలును వాయిదా వేశారు. దీనివల్ల అప్పుడు అమ్మకాలు తక్కువగా నమోదయ్యాయి. ఈ 'లో-బేస్ ఎఫెక్ట్' కారణంగానే ఈ ఏడాది వృద్ధి శాతం భారీగా కనిపిస్తోందని ఫాడా ప్రెసిడెంట్ సాయి గిరిధర్ చెప్పారు. వాస్తవానికి 2027 ఆర్థిక సంవత్సరం తొలి అర్ధభాగంలో (ఏప్రిల్-సెప్టెంబర్) మొత్తం అమ్మకాలు 1,55,12,319 యూనిట్లకు చేరడం ఒక ముఖ్యమైన మైలురాయని పేర్కొన్నారు. గత ఏడాది ఇదే సమయంతో పోలిస్తే ఇది 20.77 శాతం వృద్ధి అని వెల్లడించారు. విభాగాల వారీగా చూస్తే దాదాపు అన్ని కేటగిరీలలోనూ అమ్మకాలు గణనీయంగా పెరిగాయి. ద్విచక్ర వాహనాలు 33.08% వృద్ధితో 17,90,188 యూనిట్లు అమ్ముడు పోయాయి. ప్యాసింజర్ వాహనాలు (కార్లు) 32.10% పెరుగుదలతో 4,27,213 యూనిట్ల విక్రయాలు నమోదయ్యాయి. ఇక వాణిజ్య వాహనాలు 37.62% వృద్ధితో 1,03,557



యూనిట్లు అమ్ముడయ్యాయి. సెప్టెంబర్ నెలలో ఈ విభాగం లక్ష మార్కును దాటడం ఇదే మొదటిసారి. అదేవిధంగా త్రిచక్ర వాహనాలు 22.25% వృద్ధితో 1,32,570 యూనిట్లుగా నమోదయ్యాయి. ట్రాక్టర్లు 13.75% పెరుగుదలతో 76,906 యూనిట్లు విక్రయమయ్యాయి. ఈ అమ్మకాల్లో మరో ఆసక్తికరమైన అంశం ఎలక్ట్రిక్ (ఈవీ), ప్రత్యామ్నాయ ఇంధన వాహనాల వాటా గణనీయంగా పెరగడం. ప్యాసింజర్ వాహనాల్లో ప్రత్యామ్నాయ ఇంధన వాహనాల వాటా 41 శాతానికి చేరి, పెట్రోల్ వాహనాల వాటా (41.27%) కు దాదాపు సమానంగా నిలిచింది. ఇదే విభాగంలో ఎలక్ట్రిక్ వాహనాల వాటా 8.45 శాతానికి పెరిగింది. అన్ని కేటగిరీలలో కలిపి మొత్తం ఈవీ రిటైల్ అమ్మకాలు ఆల్-టైమ్ నెలవారీ గరిష్ఠంగా 3.34 లక్షల యూనిట్లకు చేరాయి. దాంతో మొత్తం వాహన అమ్మకాలలో ఈవీల వాటా సుమారు 13 శాతానికి చేరుకుంది. రాబోయే పండుగ సీజన్‌పై డీలర్లు పూర్తి ఆశాభావంతో ఉన్నారు. ఇప్పుడు పితృ పక్షం కారణంగా కొనుగోళ్లు వాయిదా వేసుకున్న వారు నవరాత్రులు, దసరా పండుగల సందర్భంగా వాహనాలు కొంటారని వారు భావిస్తున్నారు.

## దేశ ఆర్థిక వృద్ధిని 7.1 శాతంగా అంచనా వేసిన వరల్డ్ బ్యాంక్..!



దేశ ఆర్థికవ్యవస్థ వృద్ధిపై ప్రపంచ బ్యాంకు సానుకూల అంచనాలను వెలువరించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి గాను భారత జీడీపీ వృద్ధిరేటు అంచనాను 7.1 శాతానికి పెంచుతున్నట్లు మంగళవారం ప్రకటించింది. గత ఏప్రిల్‌లో ఈ వృద్ధి అంచనా 6.6 శాతం ఉండగా.. తాజాగా దానిని 0.5 శాతం మేర సవరించింది. ఈ ఆర్థిక ఏడాది తొలి త్రైమాసికంలో వృద్ధిరేటు అంచనాలను మించి 7.8 శాతంగ నమోదుకావడంతో ఈ నిర్ణయం తీసుకున్నట్లు తన తాజా 'ఇండియా డెవలప్‌మెంట్ అప్‌డేట్' నివేదికలో ప్రపంచ బ్యాంకు స్పష్టంచేసింది. గత ఆర్థిక సంవత్సరంలో బలమైన పెట్టుబడులు, స్థిరమైన ప్రైవేట్ వినియోగం కారణంగా వృద్ధిరేటు 7.8 శాతానికి చేరుకుందని ప్రపంచ బ్యాంకు పేర్కొన్నది. ఇదే ఒరవడి ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలోనూ కొనసాగుతున్నదని, వృద్ధికి ప్రైవేట్ వినియోగమే ప్రధాన చోదకశక్తిగా నిలుస్తుందని విశ్లేషించింది. వీటికి తోడు అంచనాల కంటే మెరుగ్గా రాణిస్తున్న ఎగుమతులు కూడా ఆర్థికవృద్ధికి మరింత ఊతమిస్తాయని వివరించింది. రంగాల వారీగా విశ్లేషిస్తే పారిశ్రామిక రంగం ముందస్తు అంచనాలను మించి రాణిస్తోందని ప్రపంచ బ్యాంకు తెలిపింది. తొలి త్రైమాసికంలో విద్యుత్ రంగం 9.3 శాతం, మౌలిక సదుపాయాలు, నిర్మాణ రంగాలు 7.2 శాతం వృద్ధిని సాధించాయి. అయితే నైరుతి రుతుపవనాల లోటు కారణంగా వ్యవసాయ రంగం పనితీరు కొంత బలహీనంగా ఉండే అవకాశం ఉందని నివేదిక హెచ్చరించింది. ఆగస్టు వరకు వర్షపాతం తక్కువగా నమోదు కావడం గ్రామీణ డిమాండ్‌పై స్వల్ప ప్రభావాన్ని చూపవచ్చని అభిప్రాయపడింది. అంతర్జాతీయ అనిశ్చితుల దృష్ట్యా ప్రైవేట్ పెట్టుబడులపై ప్రభావం పడవచ్చని, ఫలితంగా ప్రభుత్వ వ్యయం కొంత మేర తగ్గే అవకాశం ఉందని నివేదిక పేర్కొన్నది. అయినప్పటికీ పటిష్ఠమైన ప్రభుత్వ పెట్టుబడులు, అనుకూల ఆర్థిక విధానాలు ఈ లోటును భర్తీ చేస్తాయని విశ్లేషించింది.

## ఎలాన్ మస్క్ మళ్లీ ట్రిలియనీర్.. భారీగా పెరిగిన సంపద..!

టెస్లా, స్పేస్‌ఎక్స్ సంస్థ అధినేత ఎలాన్ మస్క్ మళ్లీ ట్రిలియనీర్ అయ్యాడు. మూడు నెలల విరామం తర్వాత ఆయన సంపద మళ్లీ 1 ట్రిలియన్ డాలర్ల మార్క్‌ను దాటింది. స్పేస్‌ఎక్స్, టెస్లా కంపెనీల షేర్ల విలువ గణనీయంగా పెరగడంతో సోమవారం ఒక్కరోజే ఆయన సంపద 65 బిలియన్ డాలర్లు పెరిగింది. బ్లూమ్‌బర్గ్ బిలియనీర్స్ ఇండెక్స్ ప్రకారం.. మస్క్ ప్రస్తుత ఆస్తి విలువ 1.04 ట్రిలియన్ డాలర్లుగా ఉన్నది. ఈ నెల ఆరంభం నుంచి స్పేస్‌ఎక్స్ షేర్లు 13 శాతం, టెస్లా షేర్లు 6.7 శాతం మేర లాభపడ్డాయి. దాంతో ప్రపంచ కుబేరుల జాబితాలో మస్క్ తన స్థానాన్ని మరింత పదిలం చేసుకున్నారు. రెండో స్థానంలో ఉన్న జెఫ్ బెజోస్ (సుమారు 371.5 బిలియన్ డాలర్లు) సంపద కంటే మస్క్ ఆస్తి దాదాపు మూడు రెట్లు ఎక్కువగా ఉండటం గమనార్హం. ఈ పెరుగుదల వెనుక స్పష్టమైన కారణాలు కూడా ఉన్నాయి. స్పేస్‌ఎక్స్ కంపెనీలో పెట్టుబడులకు మంచి అవకాశాలున్నాయని ప్రముఖ ఆర్థిక సేవల సంస్థ మోర్గాన్ స్టాన్లీ నివేదిక ఇవ్వడం సానుకూల ప్రభావం చూపింది. దీనికి తోడు, ఇటీవల స్పేస్‌ఎక్స్ నిర్వహించిన 'స్టార్‌షిప్' ఫ్లైట్ టెస్ట్ విజయవంతం కావడం కూడా షేర్ల విలువ పెరిగేందుకు దోహదపడింది. మరోవైపు టెస్లా కంపెనీ మూడో త్రైమాసికంలో అంచనాలకు మించి వాహనాలను డెలివరీ చేయడంతో శుక్రవారం నాడే మస్క్ సంపదకు 61 బిలియన్ డాలర్లు జత చేరాయి. 55 ఏళ్ల మస్క్ ఈ ఏడాది జూన్‌లో తొలిసారి ట్రిలియన్ డాలర్ల మార్క్‌ను దాటి ఆ ఘనత సాధించిన మొదటి వ్యక్తిగా చరిత్ర సృష్టించారు. ఆ సమయంలో ఆయన సంపద 1.45 ట్రిలియన్ డాలర్లకు చేరింది.

## వరుసగా రెండో సెషన్‌లోనూ అదే జోష్.. భారీ లాభాల్లో ముగిసిన సెన్సెక్స్, నిఫ్టీ..!

భారత స్టాక్ మార్కెట్లు వరుసగా రెండోరోజు కూడా భారీ లాభాల్లో ముగిశాయి. గత వారం వరుసగా నాలుగు సెషన్‌లలో మూటగట్టుకున్న నష్టాలకు సోమవారం నాటి ట్రేడింగ్‌తో బ్రేక్ పడింది. సోమవారం నాటి జోషే మంగళవారం కూడా కనిపించింది. మంగళవారం కూడా దేశీయ మార్కెట్లు భారీగా లాభపడ్డాయి. రిజర్వ్ బ్యాంక్ ద్రవ్య విధాన నిర్ణయం వెలువడనున్న నేపథ్యంలో పెట్టుబడిదా రులు ఫార్మా, ప్రైవేట్ బ్యాంకింగ్, చమురు-గ్యాస్ షేర్లను కొనుగోలు చేశారు. దాంతో సెన్సెక్స్, నిఫ్టీ వరుసగా రెండో సెషన్‌లోనూ లాభపడ్డాయి.సెన్సెక్స్ 685.34 పాయింట్లు పెరిగి 73,067.81 వద్ద ముగిసింది. నిఫ్టీ 220.35 పాయింట్లు లాభపడి 22,776.10 వద్ద స్థిరపడింది. దాంతో నిఫ్టీ మరోసారి 22,750 మార్కును చేరింది. నిఫ్టీ 22,800 స్థాయిని నిలబెట్టుకుంటే 23,000 మార్కు దిశగా వెళ్లే అవకాశం ఉందని మార్కెట్ నిపుణులు చెబుతున్నారు. దిగువన 22,600 వద్ద తక్షణ మద్దతు ఉందని, ఆ తర్వాత 22,500 కీలక స్థాయిగా ఉంటుందని తెలిపారు. అమ్మకాల ఒత్తిడి క్రమంగా తగ్గుతున్నదని చెప్పారు. ఆర్‌బీఐ ద్రవ్య విధాన నిర్ణయంపై మార్కెట్ వర్గాలు ప్రధానంగా దృష్టిపెట్టాయి. వడ్డీ రేట్లు, నగదు లభ్యత, ఆర్థిక పరిస్థితులపై కేంద్ర బ్యాంకు వైఖరి ఎలా ఉంటుందన్న దానిపై ఇన్వెస్టర్లు ఆసక్తిగా ఉన్నారు. నిఫ్టీలో ట్రెంట్, బీఎస్ఈ, కోటక్ మహీంద్రా బ్యాంక్ షేర్లు భారీగా లాభపడ్డాయి. ఫార్మా, కెమికల్ షేర్లలో కొనుగోళ్లు ఎక్కువగా కనిపించాయి. నిఫ్టీ



ఫార్మా సూచీ అత్యధికంగా లాభపడగా, కెమికల్ సూచీ ఆ తర్వాత స్థానంలో నిలిచింది.

# టీ20ల్లో తొలి శతకంతో రెచ్చిపోయిన అయ్యర్.. అదిరిన టీమిండియా బోణీ..!

భారత కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్(102 నాటౌట్) తొలి టీ20 శతకంతో రెచ్చిపోయాడు. వెస్టిండీస్ బౌలర్లను ఊచకోత కోసిన అయ్యర్.. విధ్వంసక ఇన్నింగ్స్‌తో విరుచుకుపడ్డాడు. 171 పరుగుల ఛేదనలో పవర్ ప్లేలోనే అభిషేక్ శర్మ(21), సంజూ శాంసన్(11)లు ఔటైనా.. ఇషాన్ కిషన్(37 నాటౌట్) అండతో చెలరేగాడు అయ్యర్. అర్ధ శతకం తర్వాత మరింత ఉతికేసిన అతడు 42 బంతుల్లో వంద కొట్టేశాడు. దాంతో.. ఎనిమిది వికెట్ల తేడాతో గెలుపొందిన టీమిండియా సిరీస్‌లో ముందంజ వేసింది. లక్నోలోని ఎకానా స్టేడియంలో శ్రేయాస్ అయ్యర్(102 నాటౌట్) శివమెత్తాడు. స్వదేశంలో అఫ్గనిస్థాన్‌పై చెలరేగిన అయ్యర్.. ఈసారి వెస్టిండీస్ బౌలర్ల భరతం పట్టాడు. తొలి టీ20లో విండీస్ నిర్దేశించిన 171 పరుగుల ఛేదనలో శుభారంభం దక్కకున్నా నేనున్నాగా అంటూ కెప్టెన్ ఇన్నింగ్స్‌తో రెచ్చిపోయాడు. ఫామ్‌లో ఉన్న ఓపెనర్ అభిషేక్ శర్మ(21)ను రోస్టన్ ఛేజ్ ఔట్ చేయగా.. అకీల్ హొసేన్ ఓవర్లో సంజూ శాంసన్(11) అతడికే రిటర్న్ క్యాచ్ ఇచ్చి వెనుదిరిగాడు. పవర్ ప్లేలో.. రెండు కీలక వికెట్లు పడిన వేళ ఇషాన్ కిషన్(37 నాటౌట్), కెప్టెన్ అయ్యర్‌లు నిలబడ్డారు. వెస్టిండీస్ స్పిన్నర్లను దీటుగా ఎదుర్కొన్న అయ్యర్, ఇషాన్ ద్వయం జట్టును గెలిపించే బాధ్యత తీసుకుంది. కాస్త కుదురుకున్నాక వీరిద్దరూ బౌండరీలతో అలరిస్తూ అర్ధ శతకం భాగస్వామ్యం నెలకొల్పగా పది ఓవర్లు స్కోర్ వంద దాటింది. ఆపై అయ్యర్ విధ్వంసం తారాస్థాయికి చేరింది. హోసేన్ ఓవర్లో 6, 4 బాదిన భారత సారథి ఫోర్డె వేసిన 14 ఓవర్లో



మూడు సిక్సర్లు, ఫోర్‌తో విశ్వరూపం చూపించాడు. సెంచరీకి చేరువైన అయ్యర్..లాంగాన్‌లో కళ్లు చెదిరే సిక్సర్‌తో అంతర్జాతీయ టీ20 తొలి వంద నమోదు చేశాడు. ఆ తర్వాత బంతికి అతడు సింగిల్ తీయగా 14.4 ఓవర్లలోనే టీమిండియా జయభేరి మోగించింది. ఎనిమిది వికెట్ల విజయంతో విండీస్‌కు షాకిచ్చిన మెన్ ఇన్ బ్లూ ఐదు టీ20 సిరీస్‌లో 1-0తో ఆధిక్యంలోకి వెళ్లింది. టాస్ ఓడిన వెస్టిండీస్‌ను షాయ్ హోప్(52), రూథర్‌ఫోర్డ్(56)లు ఆదుకున్నారు. ధనాధన్ ఆడిన వీరిద్దరూ అర్ధ శతకాలతో మెరిసినా.. విండీస్ 19.1 ఓవర్లకే కుప్పకూలింది. భారత బౌలర్లలో అరంగేట్రం కుర్రాడు నమన్ ధిర్(3-31) రాణించగా.. అక్షర్, కుల్దీప్ తలా రెండేసీ వికెట్లు తీశారు.

## టీమిండియాకు ఓపెనింగ్ తలనొప్పి.. వైభవ్ కోసం బెంచ్‌పై ఉండేది ఎవరు..?



భారత్‌లో ప్రతిభావంతులైన క్రికెటర్లకు కొదవ లేదు. ఐపీఎల్ పుణ్యమా అని ధనాధన్ ఆటతో టీ20 హీరోలుగా అవతరించిన కుర్రాళ్లు చాలామందే. వీరిలో వైభవ్ సూర్యవంశీ సమ్‌థింగ్ స్పెషల్. అవును.. విధ్వంసక ఆటతో మేటి బౌలర్లకు సైతం దడ పుట్టించే ఈ పదిహేనేళ్ల అబ్బాయి ఇప్పుడు సీనియర్లకు సవాల్ విసురుతున్నాడు. పొట్టి ఫార్మాట్‌లో అతడి కోసం వరల్డ్‌కప్ హీరో సంజూ శాంసన్‌ను సైతం పక్కనపెట్టేసిన దాఖలాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో వెస్టిండీస్‌తో సిరీస్‌లో వైభవ్ నుంచి మళ్లీ సంజూకు పోటీ ఎదురవుతోంది. పదిహేనేళ్ల కుర్రాడైన వైభవ్ సూర్యవంశీ ధనాధన్ క్రికెట్‌తో అలరిస్తుంటే స్టేడియాలకు పోటెత్తుతున్నారు అభిమానులు. అందుకే అతడిని ఆడించేందుకు భారత మేనేజ్‌మెంట్ కొన్నిసార్లు కఠిన నిర్ణయాలు తీసుకుంటోంది. ఐర్లాండ్ పర్యటనకు ఎంపికైన వైభవ్‌ను బెంచ్‌మీదే కూర్చోబెట్టినా.. ఇంగ్లండ్‌పై శాంసన్‌ను తొలగించి మనోడికి అవకాశమిచ్చారు. పెద్ద బౌండరీలున్న అక్కడ ఈ చిచ్చరపిడుగు భారీ స్కోర్లు చేయకున్నా తన మార్క్ దూకుడుతో ఆకట్టుకున్నాడు. ఆపై జింబాబ్వే పర్యటనలో రెండు అర్ధ శతకాలతో మెరిశాడు వైభవ్. అయితే.. అఫ్గనిస్థాన్‌పై మాత్రం అతడికి ఛాన్స్ రాలేదు. దాంతో, ప్రతిభావంతుడైన వైభవ్‌ను ఎందుకు ఆడిస్తలేరు? అని మాజీలు కోచ్ గంభీర్, కెప్టెన్ శ్రేయాస్ అయ్యర్‌ను ప్రశ్నించారు. ఈ పరిస్థితుల్లో.. మంగళవారం వెస్టిండీస్‌తో టీ20 సిరీస్ ప్రారంభానికి ముందు.. వైభవ్ పేరు మళ్లీ తెరపైకి వచ్చింది. పొట్టి క్రికెట్‌లో ఇప్పటికే నిరూపించుకున్న అభిషేక్ శర్మకు ఓపెనర్‌గా చోటు ఖాయమవ్వగా.. ఎటొచ్చి సంజూనే బలి అవుతున్నాడు. చిన్న వయస్కుడైన వైభవ్‌కు ఇంకా సమయం ఉందని, అతడు చూసి, గమనించి, నిరీక్షించి ఆటను మరింతగా చదవాలని బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ సూచించాడు. కోచ్ గంభీర్ సైతం.. టాలెంట్ ఉన్నాసరే కొన్నిసార్లు అవకాశం కోసం ఎదురుచూడక తప్పదు అని వైభవ్‌ను ఉద్దేశించి అన్నాడు. దాంతో.. విండీస్‌పై ఈ టీనేజ్ సంచలనం బరిలోకి దిగుతాడా? లేదా? అనేది ఆసక్తి రేపుతోంది. ఇప్పటివరకూ ఎనిమిది టీ20ల్లో రెండు అర్ధ శతకాలతో వైభవ్ 246 పరుగులు సాధించాడు. 186.36 స్ట్రయిక్ రేటు నమోదు చేసిన అతడి అత్యధిక వ్యక్తిగత స్కోర్.. 81.

# స్పోర్ట్స్

## మహిళా క్రికెట్‌లో మంధాన శకం.. స్వదేశంలోనే తొలి సవాల్..!



భారత మహిళల క్రికెట్‌లో నవశకం మొదలైంది. హర్మన్‌ప్రీత్ కౌర్ కెప్టెన్సీ నుంచి వైదొలగడంతో ఆమె స్థానంలో ఓపెనర్ స్మృతి మంధాన నాయకిగా ఎంపికైంది. స్వదేశంలో జింబాబ్వేతో వైట్‌బాల్ సిరీస్‌కు మంధానను సారథిగా ఎంపిక చేశారు సెలెక్టర్లు. వన్డేలతో పాటు టీ20లకు కెప్టెన్‌గా ఆమెను ప్రకటిస్తూ పటిష్టమైన స్క్వాడ్‌ను వెల్లడించారు. దాంతో.. ఈ సిరీస్ ముందు వరకూ వైస్ కెప్టెన్‌గా కొనసాగిన మంధాన ఇకపై పూర్తి స్థాయి కెప్టెన్‌గా బాధ్యతలు చేపట్టనుంది. మహిళా క్రికెట్‌లో స్మృతి మంధాన శకం షురూ అయింది. వెటరన్ హర్మన్‌ప్రీత్ కౌర్ వారసురాలిగా స్మృతి మంధాన కెప్టెన్సీ చేపట్టింది. ఆసియా క్రీడల్లో వరసగా రెండో స్వర్ణం అందించిన హర్మన్.. స్వచ్ఛందంగా నాయకి పాత్రను వదులుకోగా ఆమె స్థానంలో మంధాన ఎంపికైంది. మంగళవారం జింబాబ్వే సిరీస్‌కు స్క్వాడ్‌ను ప్రకటించిన సెలెక్టర్లు ఈ ఓపెనర్‌ను సారథిగా అనౌన్స్ చేశారు. సీనియర్ దీప్తి శర్మకు వన్డే వైస్ కెప్టెన్‌గా.. ఓపెనర్ షఫాలీ వర్మకు టీ20 వైస్ కెప్టెన్‌గా అవకాశమిచ్చారు. ఇకపై ప్లేయర్‌గానే కొనసాగనున్న హర్మన్‌ప్రీత్ వన్డే, టీ20 స్క్వాడ్లలోనూ చోటు దక్కించుకుంది. అక్టోబర్ 16 నుంచి భారత్, జింబాబ్వే మధ్య పొట్టి సిరీస్ జరుగనుంది.

**భారత వన్డే స్క్వాడ్:** స్మృతి మంధాన(కెప్టెన్), షఫాలీ వర్మ, ప్రతికా రావల్, హర్మన్‌ప్రీత్ కౌర్, హర్లీన్ డియోల్, తేజల్ హసబ్నిస్, దీప్తి శర్మ(వైస్ కెప్టెన్), యస్తికా భాటియా(వికెట్ కీపర్), రీచా ఘోష్(వికెట్ కీపర్), వైష్ణవి శర్మ, నందిని శర్మ, శ్రీ చరణి, క్రాంతి గౌడ్, సయాలీ సత్ఘరే, రేణుకా ఠాకూర్.

**భారత టీ20 స్క్వాడ్:** స్మృతి మంధాన(కెప్టెన్), షఫాలీ వర్మ(వైస్ కెప్టెన్), నికీ ప్రసాద్, హర్మన్‌ప్రీత్ కౌర్, అనుష్క శర్మ, రీచా ఘోష్(వికెట్ కీపర్), జి.కమలిని(వికెట్ కీపర్), దీప్తి శర్మ, ప్రేమా రావత్, నందిని శర్మ, శ్రీ చరణి, క్రాంతి గౌడ్, అరుంధతి రెడ్డి, మిన్ను మణి, జింతిమణి కలిత.



## కేరాఫ్ కంచరపాలెం డైరెక్టర్ కొత్త మూవీ.. హీరోయిన్‌గా పుష్ప-2 ఫేమ్

కేరాఫ్ కంచరపాలెం మూవీతో సూపర్ హిట్ అందుకున్న డైరెక్టర్ వెంకటేశ్ మహా. ఈ చిత్రంతో ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్నారు. ఆయన తాజాగా మరో చిత్రాన్ని ప్రకటించారు. సరికొత్త కథతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. తాజా చిత్రానికి అట్టహాసం అనే టైటిల్ ఖరారు చేశారు. ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. దీంతో పాటు ఫస్ట్ లుక్ పోస్టర్ కూడా రిలీజ్ చేశారు. కంచరపాలెం తరహాలోనే ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మూవీలో కేరాఫ్ కంచరపాలెం ఫేమ్ కార్తీక్ రత్నం, పుష్ప ఫేమ్ పావని కరణం ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. వీరితో దర్శకుడు వెంకటేశ్ మహా, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ స్రవంతి పెపకాయల కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ మూవీని చింతా గోపాలకృష్ణ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి స్మరణ్ సంగీతం అందిస్తున్నారు. 2027 వేసవి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తెచ్చేలా ప్లాన్ చేస్తున్నారు.

## కల్ట్ బాయ్స్ రీఎంట్రీ..

### రెట్టింపు వినోదంతో 'హుషారు 2' రాక!

టాలీవుడ్ యువతను ఒక ఊపు ఊపేసిన ఐకానిక్ యూత్‌ఫుల్ ఫ్రాంచైజీ 'హుషారు' మరోసారి థియేటర్లలో సందడి చేసేందుకు సర్వం సిద్ధం చేసుకుంటోంది. 2018లో ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలై బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ సృష్టించిన ఈ సినిమా, యూత్ కల్చర్‌కు కొత్త అర్థం చెప్పింది. ఇప్పుడు అదే జోరును కంటిన్యూ చేస్తూ, దర్శకుడు శ్రీహర్ష కొనుగంటి ఈ చిత్రానికి సీక్వెల్‌గా 'హుషారు 2'ను అధికారికంగా ప్రకటించారు. ఈ మేరకు విడుదల చేసిన టైటిల్ అనౌన్స్‌మెంట్ పోస్టర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతూ, సినిమాపై అంచనాలను తారాస్థాయికి చేర్చింది. ఈ చిత్రానికి సంబంధించిన టైటిల్ పోస్టర్ చూస్తేనే మేకర్స్ ఎలాంటి డిఫరెంట్ కాన్సెప్ట్‌తో వస్తున్నారో అర్థమవుతోంది. మొదటి భాగంలో ఐదుగురు స్నేహితులు తయారు చేసిన 'కబూమ్' బీరు ఉన్న ట్రక్కును కొందరు బలవంతంగా లాగుతుండగా, వారి మధ్యలో ఒక పెద్ద పాము చిక్కుకుని భయపెడుతున్నట్లుగా డిజైన్ చేశారు. ట్రక్కు కింద తాబేలు, కాస్త దూరంలో బంగారు నగల పెట్టె, వెనుక ఒక ఫ్యాక్టరీ ఉండటం ఈ పోస్టర్‌కు మరింత ఇంటెన్సిటీని తెచ్చాయి. ఇది హిందూ పురాణాల్లోని క్షీర సాగర మథనం (దేవతలు, రాక్షసులు అమృతం కోసం చేసిన మథనం)ను తలపించేలా ఉండటంతో, ఈ కథకు అమృత మథనానికి మధ్య ఉన్న లింక్ ఏంటనే క్యూరియాసిటీ ప్రేక్షకుల్లో విపరీతంగా పెరిగిపోతోంది. దీనికి సమాధానం తెలియాలంటే సినిమా విడుదల వరకు ఆగాల్సిందే. మొదటి భాగం అందించిన ఎనర్జీకి మించి, ఈ సీక్వెల్‌లో డబుల్ ఫన్, నాన్‌స్టాప్ మ్యాడ్‌నెస్‌తో పాటు సరికొత్త యూత్‌ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ ఉండబోతుందని చిత్ర యూనిట్ స్పష్టం చేసింది. ఒరిజినల్ క్రియేటర్ శ్రీహర్ష కొనుగంటి మరోసారి మెగాఫోన్ పట్టుకుని ఆధునిక సంబంధాలు, కాలేజీ కుర్రాళ్ల అల్లరిని మరింత వినూత్నంగా వెండితెరపై ఆవిష్కరించనున్నారు. ఈ చిత్రంలో రాహుల్ రామకృష్ణ, అశోక్ గల్లా, రవి అంథోని, దినేష్ తేజ్, శశిధర్ కొచర్లకోట, విధి యాదవ్, అభిజ్ఞ ఉతులూరు, భగవాన్ తివారి, జతిన్ గోసామి, రజయ్ రోవన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సాంకేతిక నిపుణుల విషయానికొస్తే.. కేవ్‌మ్యాన్ స్టోరీస్, హెచ్‌కె ఫిల్మ్స్, కలియుగ వారధి క్రియేషన్స్ సంయుక్తంగా ఈ సినిమాను అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నాయి. రాహుల్ వర్మ, కె.వీణా రాణి, కె.హనుమంత్ రాజు నిర్మాతలుగా వ్యవహరిస్తుండగా, కోమటిరెడ్డి శరణ్ రెడ్డి సహ నిర్మాతగా ఉన్నారు. సినిమాకి సన్నీ ఎం.ఆర్ సంగీతం అందిస్తుండగా, రామ్ మిర్యాల అడిషనల్ మ్యూజిక్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. జి.శ్రీనివాస్ రెడ్డి సినిమాటోగ్రఫీ, విజయ్ వర్ధన్ కావూరి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ప్రస్తుతం సినిమా ప్రధాన షూటింగ్ షెడ్యూల్స్ అన్నీ విజయవంతంగా పూర్తి చేసుకుని, శరవేగంగా పోస్ట్ ప్రొడక్షన్ పనులను జరుపుకుంటోంది. ప్రేక్షకులకు ఒక అద్భుతమైన సినిమాటిక్ అనుభూతిని పంచేందుకు ప్లాన్ చేస్తున్న మేకర్స్, ఈ ఏడాది చివరి నాటికి సినిమాను గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.






## రవితేజ సినిమాలో జేడీ చక్రవర్తి.. కాకపోతే 26 ఏళ్ల తర్వాత మారిన సీన్ !

సినీ పరిశ్రమలో కాలం ఎవరిని ఎప్పుడు ఎక్కడ నిలబెడుతుందో చెప్పడం కష్టం. ఒకప్పుడు చిన్న పాత్రల్లో కనిపించిన నటులే తర్వాత స్టార్ హీరోలుగా ఎదుగుతుంటారు. అలాగే స్టార్ హీరోలుగా ఉన్నవారు కాలక్రమంలో విభిన్నమైన పాత్రలు చేస్తూ తమ కెరీర్‌ను కొనసాగిస్తుంటారు. ఇప్పుడు టాలీవుడ్‌లో వినిపిస్తున్న ఓ ఆసక్తికరమైన కాంబినేషన్ కూడా ఇదే విషయాన్ని గుర్తు చేస్తోంది. మాస్ మహారాజా రవితేజ హీరోగా, టాలెంటెడ్ డైరెక్టర్ వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో తెరకెక్కనున్న సినిమాలో సీనియర్ నటుడు జేడీ చక్రవర్తి కీలక పాత్రలో కనిపించనున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఒకవేళ ఈ వార్త నిజమైతే.. దాదాపు 26 ఏళ్ల తర్వాత రవితేజ, జేడీ చక్రవర్తి ఒకే సినిమాలో మరోసారి కలిసి కనిపించబోతున్నారు. అయితే ఈసారి మాత్రం అప్పటి పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. రవితేజ ఇప్పుడు టాలీవుడ్‌లో మాస్ మహారాజాగా ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకోగా.. జేడీ చక్రవర్తి కీలక పాత్రలు, ప్రతినాయక పాత్రలతో ప్రేక్షకులను మెప్పించేందుకు ప్రయత్నిస్తున్నారు. 1999లో ఎస్వీ కృష్ణారెడ్డి దర్శకత్వంలో తెరకెక్కిన 'ప్రేమకు వేళాయెరా' సినిమా అప్పట్లో మంచి విజయాన్ని అందుకుంది. ఆ సమయంలో జేడీ చక్రవర్తి స్టార్ హీరోగా వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. అదే సినిమాలో రవితేజ మాత్రం చిన్న సహాయ పాత్రలో కనిపించారు. ఆ తర్వాత రవితేజ కెరీర్ క్రమంగా మరో మలుపు తిరిగింది. పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో రూపొందిన 'ఇట్లు శ్రావణి సుబ్రమణ్యం' మొదట జేడీ చక్రవర్తి వద్దకు వెళ్లినప్పటికీ.. చివరకు రవితేజ హీరోగా ఆ సినిమా తెరకెక్కింది. ఈ చిత్రం రవితేజ కెరీర్‌కు కీలకమైన మలుపుగా నిలిచింది. 2007లో శ్రీను వైట్ల దర్శకత్వంలో వచ్చిన 'దుబాయ్ శీను'లో రవితేజ అప్పటికే పూర్తిస్థాయి స్టార్ హీరోగా ఎదిగారు. అదే సినిమాలో జేడీ చక్రవర్తి ఫ్లాష్‌బ్యాక్‌కు సంబంధించిన చిన్న పాత్రలో కనిపించారు. ఇలా ఇద్దరి కెరీర్ ప్రయాణాన్ని గమనిస్తే.. కాలంతో పాటు వారి స్థానాలు ఎలా మారాయో స్పష్టంగా కనిపిస్తుంది. ఇప్పుడు మరోసారి వీరిద్దరూ ఒకే సినిమాలో కనిపించనున్నారనే వార్త రావడంతో అభిమానుల్లో ఆసక్తి మొదలైంది. ముఖ్యంగా జేడీ చక్రవర్తి రవితేజకు ఎదురుగా ప్రతినాయకుడి పాత్రలో కనిపిస్తే.. ఈ కాంబినేషన్ మరింత ప్రత్యేకంగా మారే అవకాశం ఉంది. వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో తెరకెక్కనున్న ఈ సినిమాకు 'తులాభారం' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. రవితేజ ఇంతకుముందు చేయని తరహాలో హారర్, కామెడీ, సస్పెన్స్ థ్రిల్లర్ అంశాలను కలిపి ఈ కథను రూపొందిస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. వివేక్ ఆత్రేయకు ఉన్న ప్రత్యేకమైన హ్యూమర్‌తో పాటు మైండ్ గేమ్ తరహా కథనాన్ని రవితేజ ఎనర్జీకి జోడించి ఈ సినిమాను తెరకెక్కించనున్నట్లు సమాచారం. దీంతో ఈ ప్రాజెక్ట్‌పై మొదటి నుంచే అంచనాలు ఏర్పడుతున్నాయి. ఈ చిత్రంలో ప్రియాంక అరుళ్ మోహన్, అనస్వర రాజన్ కథానాయికలుగా నటించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇద్దరి పాత్రలకు కథలో ప్రాధాన్యత ఉంటుందని సమాచారం. ఇప్పటికే వీరి కాంబినేషన్ కూడా సినిమాపై ఆసక్తిని పెంచుతోంది.

## శ్రీవిష్ణు 'కామ్రేడ్ కళ్యాణ్' ట్రైలర్ విడుదల..

### థియేటర్లలో నవ్వులు గ్యారెంటీ!




టాలీవుడ్ హీరో శ్రీవిష్ణు నటిస్తున్న తాజా చిత్రం 'కామ్రేడ్ కళ్యాణ్'. ఈ సినిమా మేకర్స్ అఫీషియల్ ట్రైలర్‌ను విడుదల చేశారు. జానకిరామ్ మర్ల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో మహిమా నంబియార్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ప్రముఖ రచయిత, నిర్మాత కోన వెంకట్ సమర్పిస్తున్న ఈ సినిమాను కోన ఫిల్మ్ కార్పొరేషన్, స్కంద వాహన మోషన్ పిక్చర్స్ బ్యానర్లపై నిర్మిస్తున్నారు. 1990ల కాలం నాటి ఆంధ్ర–ఒడిశా సరిహద్దు మాడుగుల గ్రామం నేపథ్యంలో సాగే ఈ కథ, పూర్తి స్థాయి పీరియాడికల్ యాక్షన్–కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతోంది. శ్రీవిష్ణు తనదైన శైలిలో వినోదం పండిస్తూనే, సరికొత్త షేడ్స్‌లో ప్రేక్షకులను అలరించనున్నారు. ఈ చిత్రానికి విజయ్ బుల్గానిన్ సంగీతం అందిస్తుండగా, ఇటీవల సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ సినిమా ఖూా 16ం సర్టిఫికెట్‌ను సొంతం చేసుకుంది. భారీ అంచనాల నడుమ ఈ చిత్రం అక్టోబర్ 9న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది.

Printed and Published by V. Srinivas Reddy on behalf of M/s SAI KRISHNA PUBLICATIONS, Owned by M/s SAI KRISHNA PUBLICATIONS, Printed at – Sree Seshasai Enterprises, Plot No.98/1, Co-operative Industrial Estate, IDA Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri District, Telangana. Published at H.No.3-5-182, Kotagally, Ushaprasad Multiplex back side, Nizambad District-503001, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2010/35558 Phone No. 9440231967